నేటి కందం- నేటికి అందం

జ్ఞానమును వృద్ధి చేయగ
జ్ఞానాన్వితమైనయట్టి జగతి సృజించన్
జ్ఞానులగు శాస్త్రవేత్తలు
పూని-ప్రయోగించినా రపోలో ఏడున్ !!

(11-10-1968 అపోలో
7 ప్రయోగం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

కులం మతం ప్రాంతం
కూడుపెట్టని వివాదం
కామన్ సమస్య వదిల్తే
కాగలదేలా ఆమోదం
అసమానత పేదరికం
అందరి సమస్య నేడు
ఎవరికి వారే పోరాటం
ఏఫలితం లేదు చూడు

చురక

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 11-10-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:60 పేజీలు:6 వెల: రూ.1/-

రతన్ టాటాకు చంద్రబాబు నివాళి..

ముంబై, అక్టోబర్ 10 : ప్రఖ్యాత పారిశ్రామిక రతన్ టాటా పార్థివదేహాన్ని ముంబయిలోని నారిమన్ పాయింట్ వద్ద ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (ఎన్సీపీఏ)కి తరలించారు. ప్రముఖులు, అభిమానులు, ప్రజలు ఎన్సీపీఏలో రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో , ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కూడా రతన్ టాటా భౌతికకాయాన్ని కడసారి వీక్షించి, ఆ దిగ్గజ వ్యాపారవేత్తకు నివాళులు అర్పించారు.

టాటా కుటుంబ సభ్యులు చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ లకు వెన్నంటి ఉండి, రతన్ టాటా భౌతికకాయం ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లారు. అనంతరం చంద్రబాబు రతన్ టాటా భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. . టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూప్ ఉన్నతాధికారులు, టాటా కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రతన్ టాటా లాంటి మహోన్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చర్యలు తీసుకోండి.. ఆ తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వండి.. సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబర్ 10 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై 60 రోజుల్లో వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. 24 గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా వన్ మెన్ కమిషన్ రిపోర్టు సమర్పించాల్సిందేనని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

ఐమెక్స్ అమెరికా 2024 ఈవెంట్‌ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణా రావు

-భారతదేశంలోని ఒక ప్రధాన గమ్యస్థానంగా హైదరాబాద్ నగరం

- రాష్ట్రానికి పర్యాటకం మరియు వ్యాపారాన్ని పెంచడానికి అంచనాలు

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణా రాష్ట్ర పర్యాటక, సంస్కృతి మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ఐమెక్స్ అమెరికా 2024 ఈవెంట్‌ను సందర్శించారు, వివిధ ఓఎఅఇ ఈవెంట్‌లు మరియు ప్రదర్శనలను హైదరాబాద్‌కు అత్యంత క్రమబద్ధీకరించబడిన గమ్యస్థానంగా హోస్ట్ చేశారు. పరిశ్రమల ప్రముఖులు, భారతీయ ప్రవాసులు, అనేక ఇతర దేశాల పర్యాటక సభ్యులతో చర్చించారు. మరియు ఈవెంట్‌లు మరియు ఎగ్జిబిషన్‌ల కోసం హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యధికంగా కోరుకునే గమ్యస్థానంగా రూపొందించడానికి మరియు రూపొందించడానికి అనేక ఇతర సాధ్యమైన ఈవెంట్‌లలో పాల్గొనడం గురించి తెలుసుకున్నారు. ఎన్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ కన్వెన్షన్ విజిటర్స్ బ్యూరో సీఈఓ గ్యారీ ఖాన్‌తో కలిసి ఈ మేగా ఈవెంట్‌లో పాల్గొని, హైదరాబాద్‌ను భారతదేశంలోని ఒక ప్రధాన గమ్యస్థానంగా రాష్ట్రానికి పర్యాటకం మరియు వ్యాపారాన్ని పెంచడానికి అంచనా వేశారు. వారు తమ బలాలను ప్రదర్శించడానికి మరియు బ్రాండ్ హైదరాబాద్ మరియు దాని బలాన్ని ప్రదర్శించడానికి నామ్‌ధారి ఈవెంట్స్ ఎన్ ప్రమోషన్స్ వంటి స్థానిక ఈవెంట్ వ్యాపారాలను ప్రమోట్ చేశారు. అనేక ఇతర దేశాలతో పాటు ఈ గ్లోబల్ డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో ప్రాతినిధ్యం వహించడానికి భారతదేశం నుండి ఒక ప్రభుత్వ సంస్థ నుండి తెలంగాణ టూరిజం మాత్రమే పాల్గొనడం గమనార్హం.

సేఫ్టీ మోకులతో గీతకార్మికులకు పూర్తి రక్షణ- పొన్నం

-చెట్టు నుంచి పడిపోయారనే మాట రావద్దు
-ప్రతి నియోజకవర్గంలో పది వేల కిట్ల పంపిణీ
-బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్,అక్టోబర్ 10 : గీత కార్మికులకు సేఫ్టీ మోకులతో రక్షణగా ఉంటుందని, గీత కార్మికుల శ్రేయోస్సు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ పట్టణంలోని రామగుండం బైపాస్ రోడ్డులో కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకుల) పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1500 కిలోల బరువులను కూడా తట్టుకునే విధంగా ఈ సేఫ్టీ కిట్లను తయారు చేసినట్లు తెలిపారు. గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కిన వారి ప్రాణాలు రక్షించుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మొదటి దశలో హైదరాబాద్ మినహా 100 నియోజకవర్గాల్లో 10 వేల కిట్లు పంపిణీ చేస్తామన్నారు. రిజిస్టర్ అయిన రెండు లక్షల మంది గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు.

చెట్టు నుంచి పడిపోయారన్న మాట వినపడకూడదు

భవిష్యత్ లో తాటి చెట్టు నుండి పడి చనిపోయారని మాట వినపడకూడదన్న ఉద్దేశంతో ఈ కిట్లను పంపిణీ చేస్తున్నామని మంత్రి అన్నారు. శిక్షణ పొందిన వారందరికీ కిట్లు ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో కాటమయ్య రక్షణ కవచం మీద అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

టూరిజం స్పాట్ గా మానేరు

మానేరు రిజర్వాయర్ టూరిజం స్పాట్ గా అభివృద్ధి జరగాలని పొన్నం అన్నారు. ఎల్లమ్మ తల్లి బిడ్డగా ఈభూమి కాపాడే బాధ్యత తనదేనని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు ఈ జిల్లాలో మూడు వచ్చాయని తెలిపారు. హుస్నాబాద్ ,మానకొండూరు , మంథని లకు కాంప్లెక్స్‌లు వచ్చాయని, ఇందుకు రూ. 180 కోట్లతో భవనాలు నిర్మాణం ,మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు - రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 10 : ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

రతన్ టాటా మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంతాపం

న్యూ ఢిల్లీ /హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రతన్ టాటా మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. రతన్ టాటా దూరదృష్టి ఉన్న వ్యాపార వేత్త అని మోడీ కొనియాడారు. ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వం అందించారని, మెరుగైన సమాజం కోసం ఆయన కృషి చేశారన్నారు. వ్యాపారం, దాతృత్వంలో రతన్ టాటా శాశ్వత ముద్ర వేశారని ఎఐసిసి అగ్రనేత రాహుల్ ప్రశంసించారు. పారిశ్రామికవేత్త, గొప్ప మానవతావాదిని భారత్ కోల్పోయిందని సిఎం రేవంత్ రెడ్డి బాధను వ్యక్తం చేశారు. రతన్ టాటా నిష్క్రమణ పారిశ్రామికరంగానికి, దేశానికి తీరనిలోటు అని అన్నారు. నిబద్ధత, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు. దాతృత్వానికి ప్రతీక రతన్ టాటా అని రేవంత్ మెచ్చుకున్నారు. దిగ్గజ పారిశ్రామిక వేత్త, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా(86) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ముంబయిలోని క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి పదకొండున్నర గంటలకు తుదిశ్వాస విడిచారని టాటాసన్స్ ప్రస్తుత చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

రతన్ టాటా మరణం పట్ల టాలీవుడ్ సినీ ప్రముఖులు సంతాపం

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్)బి;: దిగ్గజ పారిశ్రామివేత్త, రతన్ టాటా మాజీ ఛైర్మన్ రతన్ టాటా మరణం పట్ల టాలీవుడ్ ప్రముఖులు సంతాపం తెలిపారు. రతన్ టాటా మృతిపట్ల నటుడు, ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. రతన్ మరణం దేశానికి తీరని లోటు అని, భారత పారిశ్రామిక రంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆయన ఆదర్శం అని ప్రశంసించారు. ఉప్పు నుంచి మొదలుకొని విమానయాన రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనిస్తుందన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని పవన్ ప్రశంసించారు. భారత దేశం ఇప్పటి వరకు చూసిన గొప్ప దార్శనికుల్లో ఆయన ఒకరని మెగాస్టార్ చిరంజీవి ప్రశంసించారు. సేవలో రతన్‌ను మించిన వారు లేరని, పరోపకారి అని, అసాధరణ మానవుడు అని కొనియాడారు. భారత దేశం నిర్మాణంలో అద్భుతంగా కృషి చేశారరన్నారు. రతన్ మృతి భారతీయులకు బాధాకరమైన రోజు అని చిరు తెలిపారు. రతన్ టాటా ఔదార్యం, వివేకం, నిబద్ధత ప్రపంచంపై చెరగిని ముద్ర వేసిందని సూపర్ స్టార్ మహేశ్ బాబు తెలిపారు. పారిశ్రామిక రంగంలో ఓ దిగ్గజాన్ని కోల్పోయామన్నారు. ఆయన ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపి ఎప్పటికీ జీవించే ఉంటారని, గొప్ప వ్యక్తికి వీడ్కోలు పలుకుతున్నామని మహేష్ బాబు పేర్కొన్నారు. రతన్ తెలివితో ఎంతో మంది జీవితాలను మార్చేశారని టాలీవుడ్ నటుడు ఎన్‌టిఆర్ తెలిపారు. భారత దేశం ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటుందని, ఆయనది బంగారంలాంటి హృదయం అని, టాటా ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ఎన్‌టిఆర్ తెలిపారు.

ఆర్థిక ప్రగతికి మానవత్వాన్ని అద్దిన అరుదైన పారిశ్రామికవేత్త రతన్ టాటా

- రతన్ టాటా మరణం పట్ల కేసీఆర్ సంతాపం

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భారత సమాజం గర్వించే ప్రపంచ వ్యాపార దిగ్గజం, పద్మ విభూషణ్ రతన్ టాటా మరణం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. ఆర్థిక ప్రగతికి మానవత్వాన్ని అద్దిన అరుదైన పారిశ్రామికవేత్త రతన్ టాటా అని పేర్కొన్నారు.

సమాజహితుడిగా వారి తాత్వికత, దార్శనిక కార్యాచరణ ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరికీ ఆయన ఆదర్శం అని కేసీఆర్ అన్నారు. పారిశ్రామిక ప్రగతికి మానవీయ కోణాన్ని అద్దిన మానవతావాది, దార్శనికుడు, పరోపకారి రతన్ టాటా అని కేసీఆర్ కొనియాడారు. అభివృద్ధి ఫలాలు కింది స్థాయికి చేరుకోవాలనే సామాజిక ఆర్థిక తాత్వికతను సొంతం చేసుకున్న అరుదైన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని కేసీఆర్ తెలిపారు.

సమాజ సంక్షేమం కోసం, రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకోసం జీవితకాలం తపించిన రతన్ టాటా ఆదర్శాలు, కార్యాచరణ ప్రపంచ ఆర్థిక పారిశ్రామిక రంగానికి దిక్సూచిగా నిలవాలని కేసీఆర్ ఆకాంక్షించారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఒక కార్యక్రమానికి హాజరై, నూతన తెలంగాణ రాష్ట్రం అనతికాలంలో సాధిస్తున్న అభివృద్ధిని అభినందించడం, సాంకేతిక పారిశ్రామిక రంగాల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దార్శనిక కార్యాచరణ పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేయడం తెలంగాణ కు గర్వకారణమని కేసీఆర్ స్మరించుకున్నారు. మానవతావాది రతన్ టాటా మృతి భారత పారిశ్రామిక రంగానికే కాకుండా సమాజ సంక్షేమాన్ని ప్రగతిని కాంక్షించే ప్రతి ఒక్కరికీ తీరని లోటని కేసీఆర్ అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రతన్ టాటా భౌతిక కాయాన్ని కడసారి నివాళులు

-పెద్ద ఎత్తున ఎన్ సిపిఏ లాన్స్ కు చేరుకున్న ప్రజలు

ముంబై అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా భౌతిక కాయాన్ని కడసారి చూసి నివాళులు అర్పించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఎన్ సిపిఏ లాన్స్ కు చేరుకున్నారు. రతన్ టాటా తన 86 వ ఏట మృతి చెందారు. చనిపోవడానికి ముందు ఆయన ముంబై లోని ఓ ఆసుపత్రి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియూ) లో చికిత్స పొందారు. రతన్ టాటా ఓ అసాధారణ వ్యక్తి.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని మోడీ తన ఎక్స్ పోస్ట్ లో ఆయన ఓ 'దార్శనికుడు' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా రతన్ టాటాకు తమ సంతాపం ప్రకటించారు. కాగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 10న(గురువారం) రాష్ట్ర సంతాప దినంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు జరుగుతాయని , ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని సగం అవతనం చేస్తారని ప్రకటించారు.

తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియపట్ల హర్షం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన బీసీ సంక్షేమ సంఘం నేతలు

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీసీ సంక్షేమ సంఘం నేతలు. హర్షం వ్యక్తం చేసారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వం లో బ్లీహిల్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన బీసీ సంక్షేమ సంఘం నేతలు. కలిసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీహరి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం నేతలు.

ఆయుధ పూజ నిర్వహించిన సీపీ ఆనంద్

హైదరాబాద్, అక్టోబర్ 10 : దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం హైదరాబాద్ సిటీ పోలీస్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని ఆయుధ వాహనాలకు పూజలు నిర్వహించారు.

అనం తరం కార్ హెడ్ క్వార్టర్స్‌లో నూత నంగా నిర్మించిన పోలీస్ సబ్సిడరీ క్వా ంటీన్‌ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సీపీ మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.

ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దుర్గామాత ఆశీస్సులతో అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా విధులు నిర్వహించాలని సిబ్బందిని, అధికారులను కోరుతూ సిటీ పోలీసు లకు దసరా శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు రక్షిత కృష్ణమూర్తి, రాహుల్ హెగ్డే, స్నేహ మేర, శ్వేత, పాటిల్ కాంతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌కు సాహిత్యంలో నోబెల్ పురస్కారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : లిటరేచర్‌లో దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌కు నోబెల్ పురస్కారం దక్కింది. సాహిత్యంలో ఆమె చేసిన విశేష కృషికి రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సెన్సెస్ 2024 సంవత్సరానికి గాను నోబెల్‌ను ప్రకటించింది. గతేడాది నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోసేకు నోబెల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. మానవ జీవితపు దుర్బలత్వాన్ని, చారిత్రక విషాదాన్ని ఆమె తన గద్య కవిత్వంతో కళ్లకు కట్టినట్లుగా రాయల్ స్వీడిష్ అకాడమీ తెలిపింది. బుధవారం కెమిస్ట్రీ రంగంలో చేసిన కృషికి ఈ ఏడాది ముగ్గురికి ఈ గౌరవం దక్కింది.

డేవిడ్ బేకర్‌కు కంప్యూటేషనల్ ప్రొటీన్ డిజైన్, ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్‌లో డెమిస్ హస్సాబిస్, జాన్ ఎం జంపర్‌లకు సంయుక్తంగా నోబెల్‌ను ప్రకటించారు. జాన్ జే హాప్‌ఫీల్డ్, జియోఫ్రీ ఈ హింటన్‌లో భౌతికశాస్త్రంలో చేసిన కృషికి నోబెల్ దక్కింది. వైద్యరంగంలో చేసిన కృషికి విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రువ్‌కున్‌లకు సంయుక్తంగా నోబెల్‌ను ప్రకటించారు. మైక్రో ఆర్ఎన్ఏను కనుగొన్నందుకు ఇద్దరికీ నోబెల్ ఇచ్చారు. తాజాగా సాహిత్యరంగానికి నోబెల్‌ను ప్రకటించారు. ఇక శుక్రవారం నోబెల్ శాంతి పురస్కారాన్ని ప్రకటించనున్నారు. ఆర్థిక రంగంలో నోబెల్‌ను ఈ నెల 14న ప్రకటించనున్నారు. నోబెల్ పురస్కారం అందుకున్న వారికి మిలియన్ డాలర్ల నగదు పారితోషకం అందించనున్నారు. 1896లో మరణించిన అవార్డు వ్యవస్థాపకుడు, స్వీడిష్ ఆవిష్కర్త ఆల్ఫ్రెడ్ నోబెల్ వీలునామా ప్రకారం 1904లో నోబెల్ పురస్కారాలను ప్రకటిస్తూ వస్తున్నారు.

మొదట భౌతిక శాస్త్రంలో, రసాయన శాస్త్రంలో, సాహిత్యంలో, వైద్యశాస్త్రంలో కృషి చేసిన శాస్త్రవేత్తలకు, ప్రపంచ శాంతికి కృషిచేసిన వారికి ఏటా నోబెల్ పురస్కారాలను ప్రకటిస్తూ వస్తున్నారు. అయితే, 1963 నుంచి బ్యాంక్ ఆఫ్ స్వీడన్ నుంచిఆల్ఫ్రెడ్ నోబెల్ గౌరవార్థం ఆర్థికశాస్త్రంలో కృషి చేసిన వారికి సైతం నోబెల్‌కు ఎంపిక చేయడం జరుగుతున్నది.

లింగ వివక్ష బూట్ల కింద నలుగుతున్న అభాగ్య బాలికలు

(11 అక్టోబర్ 'అంతర్జాతీయ బాలికల దినం' సందర్భంగా)

బాలిక అంటే భారం. ఆడ పిల్లంటే అత్తారింటి ఆడదే. బాలికంటే నలిపి పారేసే మల్లెపువ్వు. బాలికంటే బలుపున్నోడి ఆట బొమ్మే. అమ్మాయంటే ఆట పట్టించే వస్తువు. యువతి అంటే క్రూరులకు అలుసు. భారతంలో బాలిక అంటే నాకి, నలిపి చెత్తబుట్టలో విసిరేసే విస్తరాకు. నిర్భయలు, ఉన్నావ్‌లు, హత్రాస్‌లు, దిశల గత భయానక అనుభవాలతో అనుక్షణం శీలాన్ని అరచేతిలో పెట్టుకొని భయపడుతూ బతుకుతున్నారు సున్నిత అభాగ్య అబలలు. ప్రపంచవ్యాప్తంగా 18 ఏళ్ళలోపు వయసున్న బాలికలు 1.1 బిలియన్లు ఉన్నారు. విశ్వవ్యాప్తంగా బాలికల పలు సమస్యలు, భద్రత, సాధికారత, లింగ వివక్ష, విద్య వంటి అంశాలను చర్చించడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కెనడా మహిళ 'రోనా ఆంబ్రోస్' చొరవతో ఐక్యరాజ్యసమితి 2012 నుండి ప్రతియేటా 11 అక్టోబర్‌న "అంతర్జాతీయ బాలికల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ గర్ల్ చైల్డ్)" నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

బాలికల సమస్యలు:

బాలికలను విద్యకు దూరం చేయడం, అమ్మాయిల్ని వంటింటికి పరిమితం చేయడం, బాల్యవివాహాలు, పోషకాహారలోపం, హక్కుల్ని కాలరాయడం, కుటుంబంలో నిర్ణయాధికారం లేకుండా ద్వితీయ శ్రేణి పౌరురాలిగా పక్కన బెట్టడం, వివక్ష నుండి రక్షించడం, లైగింక హింసలు, మానభంగాలు, బాలికల్ని కార్మికులుగా మార్చడం, వైద్య సదుపాయాల లేమి, లింగ వివక్ష లాంటి పలు సమస్యలు అనాదిగా వస్తున్నాయి. విశ్వవ్యాప్తంగా 62 మిలియన్ల బాలికలు నిరక్షరాస్యతతో సతమతమవుతూ వంటింటికి, తమ వృత్తులకే పరిమితం అవుతున్నారు. బాలికల్లో 25 శాతం బలవంతంగా బాల్యవివాహాలు ఉచ్చులో పడుతున్నారు. మన దేశంలో 10 ఏళ్ళు దాటిన బాలికలకు నేటికీ బాల్యవివాహాలు, బాలికల్ని పనిలో పెట్టుకోవడం, ఫీమేల్ జనిటల్ మ్యుటిలేషన్ లాంటి దురాచారాలకు గురి అవుతున్నారు. పేద కుటుంబాలలో 80 శాతం బాలికలు ప్రాథమిక విద్యకు కూడా దూరం అవుతున్నారు. ప్రపంచ బాల్యవివాహాలలో 33 శాతం ఇండియాలో జరుతున్నాయని అంచనా. భారత మహిళల్లో 75 శాతం ఏదో ఒక గృహ హింసకు గురి అవుతున్నారు. గ్రామీణ బాలికలు వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికురాళ్లు, బాల్య వివాహాలు, వంట పనులు, ఇటుక బట్టీలు, అసంఘటిత రంగాల్లో తమ బాల్యాన్ని కోల్పోతున్నారు.

బాలికల అభ్యున్నతి మార్గాలు:

అంతర్జాతీయ బాలికల దినం-2024 సందర్భంగా "సుస్థిరాభివృద్ధిలో బాలికల భాగస్వామ్యం" అనబడే నినాదం తీసుకున్నారు. కౌమారదశలో ఉన్న అమ్మాయిలను లింగ వివక్ష లేకుండా సాధారణ జనజీవన స్రవంతిలోకి ఆకర్షించడానికి ప్రభుత్వాలు పలు చట్టాలను చేసి అమలు చేస్తున్నారు. బాలికలకు విద్య, ఉద్యోగం, ఆరోగ్య సదుపాయాలు, గౌరవప్రద జీవితం, ఆర్థిక స్వేచ్ఛ, నిర్ణయాధికారంలో భాగస్వామ్యం, లైంగిక వేధింపుల కట్టడి, అత్యాచారం చేసిన వారికి కఠిన దండన, హక్కుల కల్పన, ఆస్థి హక్కు, నాయకత్వ అవకాశాల కల్పన, గృహ హింస లేకుండా చూడడం, నైపుణ్యాభివృద్ధి, మహిళా భద్రత, బాల్యవివాహాల రద్దు, అన్ని రంగాల్లో సమాన అవకాశాల కల్పన లాంటి సకారాత్మక చర్యలు తీసుకుంటున్నారు. అమ్మాయిలకు అబ్బాయిలతో సమానంగా విద్య, వైద్య, ఉద్యోగ ఉపాధి, లింగ సమానత్వం, వృత్తి నైపుణ్య వికాసం, పోషకాహారం, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిషేదించడం, సదుపాయాల కల్పన, విద్యాలయాల్లో టాయిలెట్ల ఏర్పాటు, ఆస్థి హక్కు కల్పన, ఆచారాల పేరుతో అమ్మాయిల అణచివేత, ప్రసూతి ఆసుపత్రుల అందుబాటు, లింగ ఆధారిత అత్యాచారాల కట్టడి, పరిసరాల పరిశుభ్రత లాంటి చర్యలను తీసుకోవాలి. అదే జరిగితే అమ్మాయిలు భూమి, ఆకాశం, సముద్ర జలాల్లో తమ సత్తా చాటుకునే అవకాశాలన్నింటిని తీసుకొని, అబ్బాయిలతో సమానంగా, కొన్నిసార్లు ఉత్తమంగా తమ విధులను నిర్వహిస్తున్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో యువతుల్ని ప్రోత్సహించాల్సిన సమయం ఆసన్నమైంది.

ఆమె బహుముఖ ప్రజ్ఞాశాలి:

మహిళ అంటే అమ్మ, ఆలి, అక్క, చెల్లి, కూతురు, బాధ్యతగల పౌరురాలు, నాయకురాలు, మార్గదర్శి, ఔత్సాహికురాలు, ఉద్యోగిని, ఆర్థిక ఆధారం వంటి పాత్ర నిర్వహిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి. మహిళా సాధికారతతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుంది. 2021 వరకు ప్రపంచంలో 435 మిలియన్ల మహిళలు దినసరి కనీస ఆదాయం పొందలేని దుస్థితిలో ఉంటారని అంచనా. దీనికి తోడుగా కోవిడ్-19 కల్లోలంతో అనేక మిలియన్ల అమ్మాయిలు పేదరికంలోకి నెట్టబడ్డారు. ప్రపంచ స్థాయిలో ప్రతి ముగ్గురిలో ఒక మహిళ లైగింక, గృహ లేదా భౌతిక హింసలను అనుభవిస్తున్నది. ఇప్పటికీ 60 శాతం ప్రపంచ దేశాల్లో లింగ వివక్ష అనాదిగా ఆచారంగా పాటించబడుతోంది.

లింగ నిష్పత్తి సమస్య:

భారతదేశంలో 2020 అంచనాల ప్రకారం 108 పురుషులకు 100 మహిళలు ఉన్నారు (1000 :924). ఇండియా జనాభాలో 51.96 శాతం పురుషులు, 48.04 శాతం మహిళలు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా పురుషులు 50.4 శాతం మరియు స్త్రీలు 49.6 శాతం ఉన్నారు. అమ్మాయిల సంఖ్య తగ్గడానికి కారణాలుగా గర్భంలో అమ్మాయి ఉందని తెలిసి భ్రూణహత్యలకు పాల్పడడం, ఆరోగ్య సదుపాయాల లేమి, బాల్యవివాహాలతో కౌమారదశలోనే గర్భం దాల్చడం, ప్రసూతి ఆసుపత్రులు సమీపంలో లేకపోవడం, అవిద్యతో అవగాహనాలేమి లాంటివి చెప్పవచ్చు. భ్రూణహత్యల్లో 90 శాతం గర్భస్థ శిశువు ఆడపిల్ల కారణమని తేలింది. దీనిని గమనించిన ప్రభుత్వాలు లింగనిర్ధారణ పరీక్షలను నిషేధించింది.

లింగ సమానత్వ సాధనకు ప్రభుత్వ ప్రయత్నాలు:

భ్రూణహత్యల నిరోధానికి 'కిషోరి శక్తి యోజన', ప్రసూతి వైద్య సదుపాయాల కల్పనకు 'సమృద్ధి యోజన', వైద్య సదుపాయాల కల్పనకు 'ఆయుస్మతి యోజన' పథకాలను అమలు చేస్తున్నారు. 2015లో "బేటీ బచావో, బేటీ పడావో" పథకంతో కేంద్ర ప్రభుత్వ బాలికల అభ్యున్నతికి కృషి చేస్తున్నది. ఆడ పిల్లల్ని రక్షించుకోవడం, ఉన్నత విద్య అందించడం, భ్రూణహత్యలను నిరోధించడం, మహిళలపై అత్యాచారాలను కట్టడి చేయడం లాంటి చర్యలతో లింగ వివక్ష సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అమ్మాయిల మానసిక, సాంఘిక, భౌతిక, ఆర్థిక సమస్యలను అధిగమించడానికి తగు చర్యలు తీసుకోవాలి. యువతులపై ఆసిడ్ దాడులు, భ్రూణహత్యలు, అత్యాచారాలు, మానభంగాలు, భౌతిక గృహ హింస, కిడ్నాపులు లాంటివి జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవడం ప్రభుత్వాల కనీస బాధ్యత.

చదువులో సరస్వతి, సంపదలో లక్ష్మి, ధైర్యంలో దుర్గమాతలు మనకు ఆదర్శ మహిళలని నమ్మిన సంస్కృతి గల హిందుస్థాన్‌లో యువతుల పట్ల వివక్ష జాతికే సిగ్గు చేటు. మహిళలో అమ్మను, చెల్లిని చూద్దాం. అమ్మాయిలను మహాశక్తి రూపాలుగా పూజిద్దాం. అమ్మాయిని ఆది దేవతగా ఆరాదిద్దాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ ముంబయి, విద్యా సమీక్ష కేంద్ర మహారాష్ట్ర సంస్థ ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : మహారాష్ట్రలో రూ.7600 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రేపు మధ్యాహ్నం 1 గంటకు వీడియో అనుసంధానం ద్వారా శంకుస్థాపన చేయనున్నారు.

నాగపూర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునికీకరణకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. దీని మొత్తం అంచనా వ్యయం దాదాపు రూ.7000 కోట్లు. తయారీ, విమానయానం, పర్యాటకం, సరుకు రవాణా, ఆరోగ్య సంరక్షణ సహా బహుళ రంగాలలో వృద్ధికి ఇది ఊతమివ్వనుంది. నాగపూర్ నగరంతో పాటు విదర్భ ప్రాంతం అంతటికీ ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

షిర్డీ విమానాశ్రయంలో 645 కోట్ల రూపాయల విలువైన నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనానికి ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇది షిర్డీకి వచ్చే పర్యాటకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, సదుపాయాలను అందిస్తుంది. ప్రతిపాదిత టెర్మినల్ నిర్మాణ శైలి సాయిబాబా ఆసీనులయ్యే వేప చెట్టును పోలి ఉండనుంది.

అందరికీ సరసమైన, అందుబాటులో గల ఆరోగ్య సంరక్షణను అందించాలనే తమ ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా, మహారాష్ట్రలోని ముంబయి , నాసిక్, జల్నా, అమరావతి, గడ్చిరోలి, బుల్దానా, వాషిం, భండారా, హింగోలి, అంబర్‌నాథ్ (థానే)ల్లోని 10 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కార్యకలాపాలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల పెంపుతో పాటు, ఈ కళాశాలల్లో ప్రజలకు ప్రత్యేక తృతీయ ఆరోగ్య సంరక్షణ సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి.

భారతదేశాన్ని "ప్రపంచ నైపుణ్య రాజధాని"గా నిలపాలన్న లక్ష్యానికి అనుగుణంగా, అత్యాధునిక సాంకేతికత, ప్రత్యక్ష అనుభవాలు, సాధనతో కూడిన శిక్షణ ద్వారా పరిశ్రమ అవసరాలకు తగిన సిబ్బందిని రూపొందించే లక్ష్యంతో, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ (ఐఐఎస్) ముంబయిని కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ఇది టాటా ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్, భారత ప్రభుత్వ సహకారంతో స్థాపించబడింది. మెకాట్రోనిక్స్, కృత్రిమ మేధ, డేటా అనాలిటిక్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి అత్యంత ప్రత్యేక రంగాలలో శిక్షణను అందించేందుకు ఈ సంస్థ ప్రణాళిక చేస్తోంది.

ఇంకా, మహారాష్ట్ర విద్యా సమీక్షా కేంద్రం (వీఎన్‌కే)ను ప్రధాని ప్రారంభిస్తారు. వీఎన్‌కే విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులకు స్మార్ట్ ఉపస్థితి, స్వాధ్యాయ వంటి లైవ్ చాట్‌బాట్‌ల ద్వారా కీలకమైన విద్యాసంబంధమైన, నిర్వహణ సంబంధమైన డేటా అందుబాటులో ఉంటుంది. వనరులను సమర్థంగా నిర్వహించడానికి, తల్లిదండ్రులు, సంస్థకు మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి, జవాబుదారీతనంతో కూడిన సహాయం అందించడం కోసం ఇది పాఠశాలలకు మంచి అవగాహనను అందిస్తుంది. ఇది బోధనా పద్ధతులను, విద్యార్థుల అభ్యాసనాన్ని మెరుగుపరచడానికి మంచి బోధనా వనరులను కూడా అందిస్తుంది.

7 కోట్లకు చేరిన 'అటల్ పెన్షన్ యోజన' స్థూల నమోదు సంఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా చేరిన 56 లక్షల మంది సహా, 'అటల్ పెన్షన్ యోజన' (ఏపీవై) పథకంలో నమోదైన వారి స్థూల సంఖ్య 7 కోట్లకు చేరింది. 2024-25 ఆర్థిక సంవత్సరంతో ఈ పథకం పదో ఏడాదిలోకి ప్రవేశించింది. సమాజంలోని అట్టడుగు సమూహాలకి అటల్ పెన్షన్ యోజనలో చోటు కల్పించడం ద్వారా పథకం మరో మైలురాయిని చేరుకున్నట్లయ్యింది. రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల బ్యాంకింగ్ కమిటీలు సహా అన్ని బ్యాంకులు చేసిన అవిశ్రాంత కృషి ద్వారా ఈ విజయం సాధ్యమయ్యింది.

ఈ పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు 'పెన్షన్ నిధి- నియంత్రణ అభివృద్ధి ప్రాధికార సంస్థ-పీఎఫ్‌ఆర్‌డీఏ' ఇటీవలి కాలంలో అనేక చర్యలు తీసుకొంది. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఏర్పాటు చేస్తున్న 'ఏపీవై బెట్ రీచ్' పథకం సహా అనేక అవగాహన, శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. మీడియా సంస్థల ద్వారా ప్రచారం, హిందీ, ఆంగ్లంతోపాటు 21 స్థానిక భాషల్లో కరపత్రాల పంపిణీ, పథకం అమలు తీరుకు సంబంధించిన సమీక్ష వంటి కార్యక్రమాలతో అటల్ పెన్షన్ యోజన పట్ల అవగాహన కల్పిస్తోంది.

అటల్ పెన్షన్ యోజనలో నమోదైన వారికి నిర్ధారిత సొమ్మును జీవితకాలం పింఛనుగా అందించడం ద్వారా వారికి "సంపూర్ణ సురక్ష కవచాన్ని" సమకూర్చడమే కాక, లబ్దిదారుడు తదనంతరం అతని లేదా ఆమె జీవిత భాగస్వామికి పింఛను అందిస్తారు. లబ్దిదారులైన భార్యాభర్తలిద్దరి మరణానంతరం, 60 ఏళ్ల వరకూ జమ అయిన సొమ్ము మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు అందిస్తారు.ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అటల్ పెన్షన్ యోజన పథకాన్ని భారత ప్రభుత్వం 2015, మే 9 న ప్రారంభించింది. నిరుపేదలు, బడుగు వర్గాలు, అసంఘటిత రంగంలోని కార్మికులు సహా భారతీయులందరికీ సార్వజనీన సామాజిక భద్రత కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది.

మరోసారి దాతృతం చాటుకున్న పవన్ కల్యాణ్

అమరావతి, అక్టోబర్ 9 : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అన్నమయ్య జిల్లాలోని మైసూరవారిపల్లి పాఠశాలకు పవన్ తన సొంత నిధులతో క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరవారిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన భూమిని అన్నమయ్య జిల్లా కలెక్టర్, రాజంపేట సబ్ కలెక్టర్ సమక్షంలో గ్రామ పంచాయతీకి అందజేశారు. పవన్ కల్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ నుంచి రూ. 60 లక్షలు వెచ్చించి పాఠశాలకు నమీనాలో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేశారు. ఈ స్థలాన్ని మైసూరవారిపల్లి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించిన సందర్భంగా మైసూరవారిపల్లి గ్రామ సభలో స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సభలో ప్రభుత్వ పాఠశాలకు ఆట స్థలం లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆట స్థలానికి భూమి కేటాయించాలని వినతిపత్రం ఇచ్చారు. పంచాయతీ పరిధిలో ఎంతో కొంత ప్రభుత్వ భూమి ఉంటుంది కదా మైసూరవారిపల్లికి సెంటు ప్రభుత్వ భూమి కూడా లేదు అని తెలిసింది. ప్రతి ఒక్కరు మన పిల్లలు దృఢంగా తయారు కావాలి. చదువుకోవాలి. మానసికంగా ఎదగాలి అని కోరుకుంటాము.

పాఠశాలల్లో పరిస్థితులు చూస్తే అగ్గిపెట్టె ల్లాంటి గదుల్లో పెట్టేస్తాం. ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేక పిల్లలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. నేను రాజకీయాల్లోకి రాక ముందే ప్రజలకు ఏదైన చేద్దామన్న ఉద్దేశంతో ఎన్జీవోగా 'పవన్ కల్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' పేరిట ఓ ట్రస్టు మొదలు పెట్టాను. అవసరం ఉన్న చోట చదువుకునే విద్యార్థులకు సాయం చేయడం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం దాని ఉద్దేశం. ఎంతో మంది చదువులకు సాయం చేసినా బయటకి చెప్పుకోవడం అలవాటు లేదు. అయితే మైసూరవారిపల్లి పాఠశాల కోసం స్థలం అడిగితే ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ప్రాథమిక వైద్యశాల కోసం మాత్రం కారుమంచి నారాయణ స్థలం ఇస్తానన్నారు.

ఆట స్థలం కోసం రూ. 20 లక్షలు సొంత ట్రస్ట్ నుంచి ఇచ్చేందుకు ముందుకు వచ్చాను. మిగిలిన మొత్తం దాతల సహకారం తీసుకోమని చెప్పాను. దసరా లోపు ఆట స్థలం ఏర్పాటు చేస్తామని గ్రామ సభలో మాటిచ్చాము. రెండు రోజుల క్రితం కార్యాలయం అధికారులు ఆట స్థలం వ్యవహారంలో ముందుకు వెళ్లలేకపోతున్న విషయాన్ని తెలియపరిచారు. చివరికి రూ. 60 లక్షలు సొంత ట్రస్టు నుంచే ఇచ్చేయాలని నిర్ణయించాము. ఆట స్థలం కోసం పగడాల పద్మావతి భూమిని గుర్తించాము. ఆమె కూడా పిల్లల కోసం విక్రయించేందుకు ముందుకు రావడంతో కొనుగోలు చేసి పిల్లల కోసం ఆట స్థలం సమకూర్చాము" అన్నారు.

స్థల విక్రేతలకు సత్కారం..

మైసూరవారిపల్లి ప్రభుత్వ పాఠశాల ఆట స్థలం కోసం భూమి విక్రయించిన పగడాల పద్మావతి గారిని శ్రీ పవన్ కల్యాణ్ గారు ఈ సందర్భంగా సత్కరించారు. పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లు, వాలీ బాల్, ఫుట్ బాల్, చెస్ బోర్డు తదితర క్రీడా పరికరాలు రెండు సెట్లు బహూకరించారు. విద్యార్థులు, స్థల విక్రేతలతోపాటు ఆట స్థలం ఏర్పాటుకు సహకరించిన పార్టీ నాయకులు, అధికారులను అభినందించారు.

ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే కీలక మైలురాళ్లను చేరుకున్న కేంద్ర ఆయుర్వేద పరిశోధనా సంస్థ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర ఆయుర్వేద పరిశోధనా మండలి(సీసీఆర్‌ఏఎస్) ఆధ్వర్యంలో నడిచే కేంద్ర ఆయుర్వేద పరిశోధనా సంస్థ (సీఏఆర్ఐ) నరికొత్త మైలురాయిని అందుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన తొలి వంద రోజుల్లో సాధించాలని నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించింది. ఆయుర్వేద విధానం ద్వారా వైద్య సదుపాయాలను మెరుగుపరిచే అంశంలో, ఆయుష్ వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో సీఏఆర్ఐ నిబద్ధతను ఈ విజయం తెలియజేస్తుంది.

లక్ష్యాన్ని చేరుకున్న వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం: వయోధికుల అవసరాలకు అనుగుణంగా ఆరోగ్యసేవలను అందించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమ లక్ష్యాన్ని సీఏఆర్ఐ అధిగమించింది. దీని ద్వారా 2000 మంది వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అవుట్ పేషెంట్ విభాగం ద్వారా 2,272 మందికి వైద్య సేవలు అందించారు. ఓపీడీ ద్వారా వైద్యులను సంప్రదించిన వారికి సంపూర్ణ ఆయుర్వేద పద్ధతులను అనుసరించి చికిత్స అందించి, జీవనశైలి మార్పులను సూచించారు. ఇది వయోధికుల ఆరోగ్య సమస్యలను నయం చేయడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది.

ఎస్సీఎస్పీ ద్వారా అట్టడుగు వర్గాలకు చేరువ: షెడ్యూలు కులాల ఉప ప్రణాళిక(ఎస్సీఎస్పీ)లో భాగంగా తొలి వంద రోజుల్లో 80 పర్యటనలు, 8 శిబిరాలు నిర్వహించింది. వీటి ద్వారా సుమారుగా 1500 మంది రోగులకు చికిత్సను సీఏఆర్ఐ అందించింది. అలాగే 480 మంది వ్యక్తులపై సమగ్ర సర్వే నిర్వహించి వారి జీవన పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, తరచూ సంక్రమించే వ్యాధులపై అధ్యయనం చేశారు. 1,980 స్క్రీనింగ్ పరీక్షలు చేసి జీవనశైలి సమస్యలను గుర్తించారు. ఇది వైద్య సదుపాయాలకు దూరంగా ఉన్న అట్టడుగు వర్గాల్లో ఆరోగ్య సంరక్షణకు మెరుగైన విధానాన్ని సూచిస్తుంది.

లేడీ హార్డింగ్ ఆసుపత్రిలో సమీకృత ఔషధ విభాగం ఏర్పాటు: న్యూఢిల్లీలోని లేడీ హార్డింగ్ వైద్య కళాశాల, ఆసుపత్రి ప్రాంగణంలో సమీకృత ఔషధ విభాగాన్ని సీఏఆర్ఐ ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఆధునిక వైద్య సేవలు అందించి, ఆయుష్ వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తీసుకు వస్తారు. అలాగే జాతీయ ఆరోగ్య విధానం(ఎన్‌హెచ్‌పీ) 2017 ప్రకారం సమగ్ర ఆరోగ్య సేవలను అందిస్తారు. ఓపీడీ సేవలు, పంచకర్మ పద్ధతిలో చికిత్స అందించే ప్రక్రియను ప్రారంభించడం ద్వారా ఈ మార్గ దర్శక విభాగానికి సీఏఆర్ఐ పునాది వేసింది.

ఆయుష్‌లో పారిశ్రామికీకరణ, వాణిజ్యాన్ని పెంపొందించడంపై పరిశోధన ప్రాజెక్ట్‌ను ప్రారంభించేందుకు జేఎన్‌యూతో సీఏఆర్ఐ విద్యా అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఆయుష్ ఉత్పత్తులు, సేవల నిర్వహణ సూత్రాలను అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. మొదటి వంద రోజుల్లోనే ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా ప్రారంభమైంది. ఆయుష్ పరిశోధన, పరిశ్రమ వృద్ధిలో ఇది కొత్త దశను సూచిస్తుంది

పరిశోధన, ప్రచురణల్లో ముందడుగు: ఢిల్లీ కంటోన్మెంట్ బేస్ ఆసుపత్రి, హిండన్ లోని ఎయిర్ ఫోర్స్ ఆసుపత్రుల్లో రెండు ప్రతిష్టాత్మక సర్వేలను సీఏఆర్ఐ పూర్తి చేసింది. ఎయిమ్స్, సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి, జేఎన్‌యూ లాంటి అగ్రశ్రేణి సంస్థలతో భాగస్వామ్యంతో చేపడుతున్న తొమ్మిది అధ్యయనాలతో పాటు 19 పరిశోధన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో అలెర్జీ రినైటిస్‌పై పరిశోధనా పత్రాన్ని జర్నల్ ఆఫ్ మెడికల్ ఇంటర్నెట్ రీసెర్చ్(జేఎంఐఆర్)లోని పబ్ మెడ్ స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్ ఇండెక్స్ లో ప్రచురించింది. ఇది ఆయుర్వేద పరిశోధనపై శాస్త్రీయ విశ్వసనీయతను మరింత పెంచుతుంది .

ఆయుర్వేదం ద్వారా రోగి సంరక్షణ: సెప్టెంబర్ 17న రోగుల సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్పీపీసీసీ, న్యూఢిల్లీలోని ఏఐఐఏ సహకారంతో రెండు రోజుల జాతీయ సెమినార్‌ను సీఏఆర్ఐ నిర్వహించింది. ఆయుష్ విభాగంలో నిర్ధారణ పద్ధతుల పాత్ర అనే అంశంపై లోధీ రోడ్ లోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ లో ఈ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి 150 మంది విద్యార్థులు, రీసెర్చి స్కాలర్లు, అధ్యాపకులు హాజరయ్యారు. ఆయుష్ పద్ధతుల ద్వారా రోగుల సంరక్షణపై ఈ సెమినార్ అవగాహనను పెంపొందించింది.

గుర్తింపు, సాధికారత కార్యక్రమాలు: ఎన్ఏబీహెచ్ గుర్తింపు పొందిన తొలి సీసీఆర్ఏఎస్ సంస్థగా సీఏఆర్ఐ అవతరించింది. పాఠాలజీ, బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లకు సైతం ఎన్ఏబీఎల్ గుర్తింపు లభించింది. అలాగే ఆయుష్ అధికారుల్లో నిర్వహణా నైపుణ్యాలను పెంచేందుకు ఈ ఏడాది ఆగస్టు 3వ తేదీన శిక్షణ అందించింది,

ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు: స్వచ్ఛత పఖ్వాడా, పోషణ మాహ్‌తో సహా జాతీయ ప్రచారాల్లో తన సిబ్బంది, అధికారులను చురుగ్గా పాల్గొనేలా చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, వెబినార్లు, శుభ్రతా కార్యక్రమాలను సీఏఆర్ఏ నిర్వహిస్తోంది.

తొమ్మిదో ఆయుర్వేద దినోత్సవం: ఈ నెల 29న జరిగే తొమ్మిదో ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ సంస్థ సిద్ధమవుతోంది. ఔషధ మొక్కల పంపిణీ, పాఠశాలల్లో పోటీలు తదితర కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు, వెబినార్లు, ప్రసంగాలు నిర్వహిస్తుంది.

యోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డినీ పరామర్శించిన పెద్దవంగర మండల పార్టీ నాయకులు

మహబూబాబాద్, అక్టోబర్ 10 : (నేటినిజం ప్రతినిధి): గత కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురై వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిని హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఝాన్సీరెడ్డి నివాసంలో మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్,పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ పన్నీరు వేణు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీశ్, నాయకులు సుధాగాని రాంబాబు, బానోత్ వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని పాలకుర్తి ప్రజలకు సేవలు అందించాలని కోరారు.

రక్షణ రంగంలో పారిశ్రామిక సహకారంపై భారత, జర్మనీ రక్షణ మంత్రుల మధ్య టెలిఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్‌తో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు (అక్టోబర్ 8) టెలిఫోన్ లో సంభాషించారు. రక్షణ రంగంలోని వాయుసేన, నౌకాదళ విభాగాల్లో కొనసాగుతున్న సంయుక్త కార్యకలాపాలపై క్షుప్తంగా సమీక్షించారు.

రక్షణ రంగంలో పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేసేందుకు, బలమైన రవాణా వ్యవస్థ ఏర్పాటుకు ఉన్న మార్గాలను ఇద్దరు మంత్రులు చర్చించారు. రక్షణ వ్యవహారాలకు సంబంధించిన ఒప్పందాలు, సంయుక్తంగా చేపట్టిన ప్రాజెక్టులకు సమగ్ర రూపం తీసుకొచ్చేందుకుగాను త్వరలోనే భేటీ కావాలని నిర్ణయించారు. భారత-జర్మనీ మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణను కీలకమైన అంశంగా మార్చే లక్ష్యంతో ఈ సమావేశం జరగనుంది.

Ministry of Culture
Government of India
సాహిత్య అకాడెమీ

సాహిత్య అకాడెమీ
ఆధ్వర్యంలో
నా దృష్టిలో...
కార్యక్రమానికి సాహితీ ప్రియులందరికీ సుస్వాగతం
ప్రసిద్ధ తెలుగు రచయిత
శీలా వీర్రాజు
జీవితం, రచనలపై
ప్రసిద్ధ త

ప్రపంచ భద్రతా పరిస్థితుల దృష్ట్యా బలమైన వాయుసేన అత్యవసరం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : చెన్నై తాంబరం ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో అక్టోబర్ 8న భారత వాయుసేన 92వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. అద్భుతమైన గగనతల ప్రదర్శన, అద్వితీయమైన కవాతు, అత్యాధునిక ఆయుధ సంపత్తి ప్రదర్శనలతో ఆకట్టుకున్న ఈ వేడుకలకు త్రివిధ దళాల ప్రధానాధికారి జనరల్ అనిల్ చౌహాన్ హాజరయ్యారు. వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కవాతు గౌరవ వందనాన్ని స్వీకరించారు.

జాతి ప్రయోజనాలను కాపాడడంలో ఎదురయ్యే సవాళ్ళపై విజయం సాధించేందుకు వైమానిక దళం సదా సన్నద్ధంగా ఉండాలని ఎయిర్ చీఫ్ మార్షల్ పిలుపునిచ్చారు. క్షణక్షణం మారుతున్న ప్రపంచ భద్రతా పరిస్థితులు, కొనసాగుతున్న యుద్ధాల దృష్ట్యా బలమైన వాయుసేన అత్యవసరమని ఏపీ సింగ్ చెప్పారు. వివిధ రక్షణ వ్యవస్థల మధ్య కేంద్రీయ అనుసంధానం గల నేటి పరిస్థితుల్లో, సృజనాత్మకత, వైవిధ్యమైన ఆలోచనలతో, అత్యాధునిక సాంకేతికతను అవలంబించడం కీలకమని అన్నారు.

ఈ ఏడాది వాయుసేన దినోత్సవ ఇతివృత్తమైన "భారతీయ వాయుసేన: సామర్థ్యం, బలం, స్వశక్తి", దళం ఆకాంక్షలను అతికినట్లు ప్రతిబింబిస్తోందని ఎయిర్ చీఫ్ మార్షల్ పేర్కొన్నారు. "పోనుపోనూ సాంకేతికతను అలవర్చుకోవడంలో మనం మరింత శక్తిని కూడగట్టుకుంటున్నాం. ఆయుధాలనూ, ఆయుధ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ప్రగతి సాధించాం. రక్షణ రంగ పరిశోధనలు, నూతన పరికరాల అభివృద్ధిలో ఆత్మ నిర్భర సాధన మన ప్రాధాన్యం కావాలి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, అంకుర పరిశ్రమలు, సృజనకారులు, నిపుణులు, పరిశోధన, అభివృద్ధిలో నిమగ్నమైన సంస్థలు, విద్యారంగ నిపుణుల భాగస్వామ్యంతో 'వేకిన్ ఇండియా' పథకాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు బలమైన చర్యలు తీసుకుంటున్నాం" అని వాయుసేన అధిపతి వివరించారు.

జాతి సేవకి పునరంకితమయ్యేందుకు గగన వీరులు సిద్ధంగా ఉండాలని ఉద్బోధించిన వైమానిక దళాధిపతి.. గత సంవత్సరంతో పోల్చి చూసుకొని ప్రస్తుత సామర్థ్యాన్ని సమీక్షించుకోవాలని, వేడుకలను జరుపుకుంటూనే, మెరుగుదలకు సాధ్యమైన అంశాల పట్ల దృష్టి సారించి, ప్రస్తుత, భవిష్య అవసరాలకు అనుగుణంగా తమను తాము మలుచుకోవాలని పిలుపునిచ్చారు. 2023లో సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ... వాయుసేన తన సామర్థ్యాన్ని నిరూపించుకొందని కితాబిచ్చారు. "అవసరమయిన సమయానికి, కచ్చితత్వంతో, ప్రతిసారీ ఆయుధాలను అందించగలగడం మన ప్రధాన లక్ష్యం. ఫిబ్రవరి నెలలో పోఖ్రాన్ లో జరిగిన 'వాయు శక్తి' ఆయుధ ప్రదర్శన కార్యక్రమంలో దీనిని మనం నిరూపించాం" అన్నారు.

ఈ సంవత్సరం స్నేహాసంబంధాలు గల దేశాలతో ద్వైపాక్షిక బహుపాక్షిక విన్యాసాల్లో వాయుసేన అధికసంఖ్యలో పాల్గొందని చెప్పారు. వివిధదేశాలతో కలిసి మనం నిర్వహించిన 'తరంగ్ శక్తి' విన్యాసాలు విజయవంతం కావడం, వాయుసేన సామర్థ్యానికీ, గగనవీరుల అంకితభావానికీ మచ్చుతునకగా నిలిచిందని ఎయిర్ చీఫ్ మార్షల్ ప్రశంసించారు.

మానవతా సహాయం, విపత్తు సహాయాలను అందించడంలో సరిహద్దులకు అతీతంగా మన దళం ఎప్పుడూ ముందుంటుందనీ, గత సంవత్సరం ఐఏఎఫ్ పాల్గొన్న సహాయ కార్యక్రమాలను ఉటంకించారు. సైనికులకు అనువైన పని వాతావరణాన్ని కల్పించేందుకు వైమానికదళం కట్టుబడి ఉందన్న వాయుసేన అధిపతి... సిబ్బంది సంక్షేమం, వారి కుటుంబ సంక్షేమం ముఖ్యమైనవని పేర్కొన్నారు.

కవాతు: 'ప్రెసిడెంట్స్ కలర్స్' దళ ప్రదర్శనతో ప్రారంభమైన కవాతు, దళం ఐకమత్యం, బలం, సహకార స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. త్రివిధ దళాల బ్యాండ్ ప్రదర్శనతో వాతావరణం శ్రావ్యతను సంతరించుకుంది. కచ్చితత్వంతో కూడిన యుద్ధ వీరుల కవాతు చూపరుల మనసులని చూరగొంది.

గగన ప్రదర్శన: తదనంతరం ప్రారంభమైన గగనతల ప్రదర్శనలో తేలికపాటి యుద్ధవిమానాలు సహా తేజస్, సుఖోయి-30, ఎంకేఐ, పిలాటస్ విమానాలు నేలకు అతి దగ్గరగా ఎగురుతూ సాహస ప్రదర్శన చేశాయి. 'సూర్యకిరణ్ ఎరోబ్యాటిక్స్' బృందం, 'సారంగ్' హెలికాప్టర్ బృందాలు చెన్నై గగనతలాన్ని జాతీయ పతాక రంగులతో నింపి ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించాయి.

ఆయుధ ప్రదర్శన: సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో అత్యాధునిక యుద్ధ సంపత్తిని ఉంచారు. తేలికరకం యుద్ధ విమానం ప్రచండ్, సీ -295 రవాణా విమానం, ఆకాష్ క్షిపణి వ్యవస్థ, అత్యాధునిక తేలికపాటి హెలికాప్టర్ ఎంకే-4, హెచ్ టీటీ-40 శిక్షణ విమానం, రోహిణి రాడార్ లు ప్రదర్శనలో భాగ్యమయ్యాయి.

భారతీయ వాయుసేన: ఒక శతాబ్ద కాలం నుంచీ తిరుగులేని అంకితభావంతో సేవలు అందిస్తున్న భారతీయ వాయుసేన - ఈ ఏడాది ఇతివృత్తం- సామర్థ్యం, బలం, స్వశక్తి- కి తగినట్లుగా గొప్ప పదర్శన నిర్వహించింది.

పన్నుల వాటాను విడుదల చేసిన కేంద్రం

-మొత్తం రూ.1,78,173 కోట్లు నిధులు విడుదల

-తెలంగాణకు రూ.3,745 కోట్లు..

-ఏపీకి రూ.7,211 కోట్లు నిధుల పంపిణీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు రావాల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.

మొత్తంగా రూ.1,78,173 కోట్లు పన్ను వాటాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి రూ.1,78,173 కోట్లు విడుదల చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,745 కోట్లు, ఆంధ్రప్రదేశ్కు రూ.7,211 కోట్లు విడుదల చేసింది.

రతన్ టాటాకు ఎపి క్యాబినెట్ నివాళి

అమరావతి, అక్టోబర్ 10 : దిగ్గజ వ్యాపార వేత్త రతన్ టాటా మృతికి ఎపి క్యాబినెట్ సంతాపం తెలిపింది. రతన్ టాటా దేశానికి చేసిన సేవలను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రస్తావించారు. విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్ ను సృష్టించారని ముఖ్యమంత్రి కొనియాడారు. సంపదను సృష్టించడమే కాకుండా?ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా పద్మవిభూషన్ రతన్ టాటా ఎంతో కృషి చేశారని అన్నారు.

రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీరనిలోటని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రతన్ టాటా మృతికి సంతాపంగా క్యాబినెట్ రెండు నిముషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించింది. రతన్ టాటా చిత్ర పటానికి పూలు వేసి ముఖ్యమంత్రి, మంత్రులు నివాళులు అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముంబై బయలుదేరి వెళ్లారు.

ధాన్యం అమ్మిన డబ్బులు మూడు రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లో జమ

-రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం అమ్మిన డబ్బులు మూడు రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లో జమ చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్రం లోనే మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నల్గొండ జిల్లాలో గత సీజన్లో సైతం ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశారని గుర్తు చేశారు. వానకాలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బం దులు ఏర్పడిన లేదా చెల్లింపులు ఆలస్యమైన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు ఫోన్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రత్యేకించి సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని పేర్కొన్నారు. గ్రేడ్ -ఏ ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయల మద్దతు ధర, సాధారణ రకానికి 2320 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. మిల్లర్లు సన్న బియ్యంతో పాటు, దొడ్డు రకానికి సైతం ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దొడ్డు ధాన్యాన్ని తీసుకోవాలని సూచించారు. రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న వారి రుణాలను వారం పది రోజుల్లో రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రతి తరానికి ఆదర్శప్రాయుడు రతన్ టాటా.. పవన్ కల్యాణ్

అమరావతి, అక్టోబర్ 10 : పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్గ్రాబ్బంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని జనసేనాని అన్నారు. దాతృత్వంతో పాటు దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పవన్ ప్రశంసించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సంతాపం తెలియజేస్తూ పోస్టు పెట్టారు.

"ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ చైర్మన్, పద్మ విభూషణ్ శ్రీ రతన్ నోవల్ టాటా గారి మరణం భారతదేశానికి తీరని లోటు. ఆయన భారత పారిశ్రామిక రంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆదర్శంగా నిలిచారు. రతన్ టాటా నేతృత్వంలో ఉప్పు నుండి మొదలుకొని విమానయాన రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు.

ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు. కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలిచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నాను" అని జనసేనాని తన ట్వీట్లో రాసుకొచ్చారు.

తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ను జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, నంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని చెప్పింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, సిద్దిపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురిసేందుకు అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. అలాగే, శుక్రవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని హెచ్చరించింది.

కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

విజయవాడ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దుర్గామాతా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మకు ఏపీ సీఎం చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరుఫున పట్టువస్త్రాలు సమర్పించారు.

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతి మాత అవతారంలో దర్శనమిచ్చారు. ఆలయానికి వచ్చిన చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేష్, సతీమణి బ్రహ్మణి, మనువడికి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన చంద్రబాబుకు ఆలయాధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే సుజనా చౌదరి, అధికారులు పాల్గొన్నారు. చెడును జయించడమే కాదు మంచిని ప్రోత్సహించి భవిష్యత్లో రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించమని అమ్మవారిని ప్రార్థించినట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ఆ ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాల్లో పవిత్రతను కాపాడుకోవాలి, ఆధ్యాత్మిక స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఏడురోజుల వరకు ఆలయానికి ఆరులక్షల మంది భక్తులు దర్శించుకున్నారని వెల్లడించారు. ఉత్సవాల ఏర్పాట్లను పాలకమండలిని అభినందించారు. అమ్మవారి దయవల్ల రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు పడ్డాయని అన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాలు, ప్రార్థనా స్థలాల్లో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

-ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి గల సుధాకర్ డిమాండ్

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చ్జేసింది. బుదవారం బషీరాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి గల సుధాకర్ మాట్లాడుతూతెలంగాణ విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొన్నవి టీచర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి గారు 48 గంటల్లో ఒకే ఒక సంతకంతో పరిష్కరిస్తానని, ఎన్నికల మేనిఫెస్టోలో విద్యకు 15% నిధులు కేటాయిస్తామని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని ఆకర్షణీయమైన పాఠశాల ప్రాంగణాలను తరగతి గదులను తయారు చేస్తామని అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. కానీ ఇంతవరకు 10 శాతం కూడా అమలు జరగలేదన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని పలు డిమాండ్ చేసారు. ాఅ,ూా ఉద్యోగులు ఉన్నత విద్యార్హత లను పొందేందుకు ాఆ సౌకర్యాన్ని అందించడానికి ఊా ఓబ ఔనీ.342 ను పునరుద్ధరించాలి.. ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి ఇఉూా (ఉద్యోగుల ఆరోగ్య పథకం) అందించాలి. 317 ఊా ద్వారా నష్టపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి 13 జిల్లాల్లో అపేసిన బజూనీబీబవ, మెడికల్, ఎబీబీబీజీజీ బదిలీలను వెంటనే జరిపించాలి... అన్ని జిల్లాల్లో ఆఇూా లను, అన్ని నియోజక వర్గాల్లో ఆఎ ఆఇూా జూనీబి ను, అన్ని మండలాల్లో ఓఇూా పోస్టులు మంజూరు చేయాలి. ఇప్పుడున్న ప్రభుత్వం.. తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యాభివృద్ధికి 15% నిధులు కేటాయిస్తామని చెప్పింది.. కానీ, 7.1% మాత్రమే నిధులు కేటాయించింది. ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆజ డిమాండ్ చేస్తూ, 20-25% నిధులు కేటాయించాలి. సి.పిఎస్ ను రద్దుచేసి ఓ.పి.ఎస్ ను కద్దుచేయాలి. జి.వో. నెం. 25 ను రద్దుచేసి, తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలి. టీచర్లందరికి ఇంద్ల స్థలాలు కేటాయించాలి. ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్లలో ఎదురు అవుతున్న అడెక్వసీ ని సవరిస్తూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలి.ఇటీవల స్కూల్ అసిస్టెంట్గా పదోన్నతి పొందిన వారికి 13 రోజుల వేతనము వెంటనే మంజూరు చేయాలి. 5 డి.ఎ. లను తక్షణమే ప్రకటించాలి. పి.ఆర్.సి. రిపోర్టు ప్రకటించి వెంటనే అమలు చేయాలి.గురుకుల, కెజిబివి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని పరిష్కరించాలి. పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలి. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్సీటి టీచర్లకు ఓటు హక్కు కల్పించాలి... సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న 22 వేల మంది ఒప్పంద ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. యాచిఖీఇఎ లో ఉఈఅ వొకేషనల్ గెస్ట్ లెక్చరర్గా నియమించి, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. ఏకీకృత సర్వీస్ రూల్స్ను రూపొందించి యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలి.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు: లింగమల్లు యాదవ, రాష్ట్ర ఉపాధ్యాక్షులు: రమేష్ అశోక, ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, రాజు, కోశాధికారి: జనార్దన్, రాష్ట్ర కార్యదరులు: సాంబయ్య, శంకర్ నాగరాణి హరికిషన్, రవిచంద్రన్ పాల్గన్నారు. వీటి పరిష్కారానికి తక్షణమే ప్రభుత్వం పూనుకోనట్లైయితే వివిధ రూపాల్లో నిరసనలు, ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హేచ్చారించారు.

పదోసారి మార్పులేని రెపో రేటు.. ప్రకటించిన ఆర్బీఐ గవర్నర్

- వరుసగా పదోసారి కూడా రెపో రేటు ను 6.5 శాతంగానే ఫిక్స్

ముంబై అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స); : వడ్డీ రేట్లను ఆర్బీఐ మార్చలేదు. వరుసగా పదోసారి కూడా రెపో రేటు ను 6.5 శాతంగానే ఫిక్స్ చేశారు. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ ఇవాళ ద్రవ్యపరపతి కమిటీ మీటింగ్ వివరాలను వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురు సభ్యుల్లో అయిదుగురు అనుకూలంగా ఓటు వేసినట్లు శక్తికాంత్దాస్ తెలిపారు. మానిటరీ పాలసీ ఫ్రేమ్వర్క్కు 8 ఏళ్లు గడిచాయని, సంస్థాగతంగా చోటుచేసుకున్న సంస్కరణ ఇదే అని ఆయన అన్నారు.ఈ ఏడాది చివరి వరకు ఆహార ద్రవ్యోల్బణం తగ్గే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. సమృద్ధిగా వర్షాలు పడ్డాయని, బఫర్ స్టాక్ కూడా కావాల్సినంత ఉందని, దాని వల్ల ద్రవ్యోల్బణం తగ్గే అవకాశాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. జీడీపీలో ఇన్వెస్ట్మెంట్ షేర్ అత్యధిక స్థాయికి చేరినట్లు చెప్పారు. స్వదేశీ డిమాండ్ పెరగడం వల్ల మాన్యుఫ్యాక్చరింగ్ రంగం పుంజుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విధానాలు కూడా తోడ్పడినట్లు వెల్లడించారు

యూపీఐ యూజర్లకు ఆర్బీఐ శుభవార్త

UPI 123Pay లావాదేవీల పరిమితిని రూ.5వేల నుంచి రూ.10వేలకు,

- యూపీఐ వాలెట్ లిమిట్ను రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంపు

ముంబై అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);యూపీఐ యూజర్లకు ఆర్బీఐ శుభవార్త చెప్పింది. UPI 123Pay లావాదేవీల పరిమితిని రూ.5వేల నుంచి రూ.10వేలకు, యూపీఐ వాలెట్ లిమిట్ను రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. ఎంపీసీ సమావేశం అనంతరం శక్తికాంత దాస్ మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులను పెంచడం, చిన్న లావాదేవీలపై యూపీఐ లైట్ని ఉపయోగించే వారికి సౌకర్యాలను విస్తరించడమే పరిమితి పెంచడానికి ప్రధాన లక్ష్యమన్నారు.డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకే ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుందని మార్కెట్ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. కోటక్ సెక్యూరిటీస్ ప్రకారం.. వినియోగదారులకు కోసం ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుందని.. యూజర్లు స్వాగతించాలన్నారు. డిజిటల్ చెల్లింపుల ప్రయోజనాన్ని పెంచడం, చిన్న లావాదేవీల కోసం యూపీఐ లైట్ వాలెట్ని ఉపయోగించే జఖఎ లైట్ వాలెట్ను ఉపయోగించే వారికి మరింత సౌకర్యాన్ని అందించడం ప్రధాన లక్ష్యం. ఇది డిజిటల్ లావాదేవీల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొంది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.2వేల నుంచి రూ.5 వేలకు పెంచడంతో చిన్నపాటి విలువైన లావాదేవీలు సులభతరం కానున్నాయి. యూపీఐ లైట్ అకౌంట్లో యాడ్ చేసుకోవచ్చు. ప్రతి లావాదేవీకి బ్యాంక్ సర్వర్ నుంచి యాక్సెస్ లేకుండానే చెల్లింపులు చేసేలా సులభతరం కానున్నది. రోజువారీ చెల్లింపులను సులభతరం చేయనున్నది.జఖఎ 123ఖజీఎ లావాదేవీల కోసం నాలుగు పద్ధతులను అందించనున్నది. యూపీఐ 123పే అనేది ఏకీకృత చెల్లింపుల ఇంటర్ఫేస్ను సురక్షితమైన పద్ధతిలో ఉపయోగిస్తుంటారు. ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం తక్షణ చెల్లింపుల వ్యవస్థ. యూపీఐ123ఖజీఎ ద్వారా, ఫీచర్ ఫోన్ వినియోగదారులు ఐవీఆర్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) నంబర్స్, ఫీచర్ ఫోన్లలో యాప్ ఫంక్షనాలిటీ, మిస్డ్ కాల్ ఆధారిత విధానం, సౌండ్ ఆధారిత సిస్టమ్కి కాల్ చేయడం ద్వారా లావాదేవీలు జరిపే సదుపాయం ఉన్నది. ప్రస్తుతం 12 భాషల్లో అందుబాటులో ఉన్నది. యూపీఐ లైట్ ఎం-పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే యూపీఐ పేమెంట్స్ చేసేందుకు యూపీఐ లైట్ సేవలు ఉపయోగపడనున్నాయి.

గ్రూప్-1 అభ్యర్థులకు ఈ నెల 14 నుంచి అందుబాటులోకి మెయిన్స్ హాల్ టికెట్స్

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు చేస్తున్నది. ఈ క్రమంలో త్వరలోనే హాల్ టికెట్లను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 14న టీజీఎస్పీఎస్సీ అధికారిక వెబ్సైట్లో హాల్ టికెట్లు అందుబాటులోకి వస్తాయని పేర్కొంది. అభ్యర్థులంతా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని ఓ ప్రకటనలో సూచించింది. ఈ నెల 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగనున్న విషయం తెలిసిందే. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు పరీక్ష జరుగనున్నది. పరీక్ష హాల్లోకి మధ్యాహ్నం 12.30 గంటల నుంచే అభ్యర్థులను అనుమతించనున్నట్లు పేర్కొంది. ఇక గ్రూప్-1 మెయిన్స్కు 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. 3.02లక్షల మంది అభ్యర్థులు హాజరైన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షలు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు. మెయిన్స్ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ తప్ప మిగిలిన పేపర్లన్నీ అభ్యర్థులు ఎంచుకున్న భాషల్లో రాయాల్సి ఉంటుంది. గ్రూప్-1 మెయిన్స్లో మొత్తం ఆరు పేపర్లు ఉండనున్నాయి.

పరీక్షలు ఇలా..

21న జనరల్ ఇంగ్లీష్ (క్వాలిఫైయింగ్),22న పేపర్-1 (జనరల్ ఎస్ఏ),23న పేపర్-2 (చరిత్ర, సంస్కృతి, భూగోళశాస్త్రం),24న పేపర్ -3 (ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం, అడ్మిని(స్ట్రేషన్),25న పేపర్ -4 (ఎకానమీ, డెవలప్మెంట్),26న పేపర్- 5 (సైన్స్ అండ్ టెక్నాలజీ, డేటా ఇన్టర్ప్రెటేషన్,27న పేపర్-6 (తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర నిర్మాణం).

ఆర్టీసీ బస్సు ఢీకొని హోంగార్డు మృతి

కరీంనగర్,అక్టోబర్ 10 : ఆర్టీసీ బస్సు ఢీ కొని హోంగార్డు మృతి చెందిన సంగఘటన జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో గురువారం జరిగింది. మెట్పల్లి పట్టణానికి చెందిన హోంగార్డు సబ్బరాజు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు. సుబ్బరాజు ఓ హోటల్లో టిఫిన్ తీసుకొని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా నిజామాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న ఆర్టీసీ బస్సు సుబ్బరాజు బైక్ను ఢీ కొట్టింది.

ఈ ప్రమాదంలో హోంగార్డు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట

మీ ఫోన్లోలో ఇది ఉందా...

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); నేటి కాలంలో, ఆన్లైన్ పేమెంట్ యాప్ల ద్వారా లావాదేవీలు చేయడం సులభతరంగా మారింది. అయితే హ్యాకర్లు, మోసగాళ్ల కారణంగా, బ్యాంక్ ఖాతా, వ్యక్తిగత డేటా పరంగా ఈ ఫీచర్ కొన్నిసార్లు వినియోగదారులకు ప్రమాదకరం.

UPI ద్వారా డిజిటల్ చెల్లింపు సౌకర్యాన్ని పొందడానికి చాలా మంది తరచుగా జఖఎ యాప్లను ఆశ్రయిస్తారు. జఖఎ ఒక మోడ్కి ఆన్ చేయడం వలన మీ బ్యాంక్ ఖాతా ప్రమాదంలో పడుతుందని మీకు తెలుసా?

ఈ UPI మోడ్కి ఆన్ చేయవద్దు

UPI ఉపయోగించి విద్యుత్ బిల్లులు చెల్లిస్తారు, రీఛార్జ్ చేస్తారు, ఋ యాప్లను రీఛార్జ్ చేస్తారు, ఇతర యాప్లకు సబ్స్క్రయిబ్ చేస్తాము. అటువంటి చెల్లింపు ప్రతి నెలా చేయవలసి వస్తే టెన్షన్ ఫ్రీగా ఉండటానికి జఖఎ ఆటోపే మోడ్ను ఉపయోగించాలనుకుంటారు. కానీ కొన్నిసార్లు జఖఎ ఆటోపే వెజఖఎ ఆటోపే మోడ్ అంటే ఏమిటి?

UPI ఫీచర్లలో ఒకటి ఆటోపే మోడ్, ఇది వినియోగదారులను ఆటోమేటిక్ చెల్లింపులు చేయడానికి అనుమతిస్తుంది. దీని కోసం వినియోగదారులు UPI పిన్ను నమోదు చేయవలసిన అవసరం లేదు. ఒకసారిUPI PINని నమోదు చేయడం ద్వారా మీరు జఖఎ ఖఎఔని నమోదు చేయకుండానే భవిష్యత్తులో సులభంగా చెల్లింపు చేయవచ్చు.

మీరు నెలవారీ చెల్లింపు చేసే OTT యాప్ల కోసం లేదా పేమెంట్ చేయని వాటి కోసం ఆటోపే మోడ్ను ఆన్లో ఉంచినట్లయితే కొన్నిసార్లు బ్యాంక్ ఖాతా నుండి డబ్బు ఆటోమేటిక్ గా తీసే అవకాశం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సర్వీస్ కోసం ఆటోపే మోడు ఆన్ చేయాలి. కొన్ని సార్లు మనం ఉపయోగించని వాటి కోసం ఆ మోడ్ ఆఫ్ చేయాలి. లేదంలో మీ ఖాతా నుంచి డబ్బులు మిస్ అయ్యే అవకాశం ఉంది.

ఆటోపే మోడిని ఎలా డిసేబుల్ చేయాలి

1. Google Pay లేదా + PhonePe ప్రొఫైల్కి వెళ్లండి.
2. ఇక్కడ చెల్లింపు మోడ్లో మీకు ఆటోపే చూపిస్తుంది.
3. పాజ్, డిలీట్ ఆప్షన్స్ ఇక్కడ కనిపిస్తాయి.
4. పాజ్పై క్లిక్ చేసిన తర్వాత, మీరు చెల్లింపు మోడ్ను ఆపివేయాలి.

60 ఏళ్ళు దాటిన సీనియర్ సిటిజన్స్ తెలుసుకోవలసిన కొన్ని ముఖ్యమైన సూచనలు

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఒంటరిగా ప్రయాణములు చేయవద్దు

భార్య తో కలసి ప్రయాణములు చేయండి

పీక్ అవర్స్ లో బయటకు వెళ్ళకండి

ఎక్కువ నడక గాని ఎక్కువ వ్యాయామము గాని చేయకండి

ఎక్కువగా టీ వీ చూడటం చదవటం మొబైల్ ఫోన్ చూడటం చేయకండి

అనవసరము గా మందులు వేసుకోకండి

తరచుగా డాక్టర్ గారిని సంప్రదించండి రెగ్యులర్ మందులు మానకండి

పదవీ విరమణ తరువాత ఆర్థిక లావాదేవీ లను తగ్గించండి

ఎల్లపుడూ ఎ ఆ కార్డు మరియు ముఖ్యమైన ఫోన్ నంబర్స్ దగ్గర ఉంచుకోండి

గతం గురించి మర్చిపోండి మరియు భవిష్యత్ గురించి ఎక్కువ గా ఆలోచించకండి

మీ ఆరోగ్యానికి అనువైన ఆహారాన్ని మెల్లగా నమలి తినండి

మీరు బాత్ రూమ్ లో జాగర్త గా ఉండండి . మీరు ప్రతి రోజు రెండు లీటర్లు నీరు త్రాగండి గోరువెచ్చని నీరు మంచిది

మద్యపానం ధూమపానం మానండి అవి ఆరోగ్యానికి ప్రమాదము

మీరు సాధించిన విజయాల గురించి గాని మీరు గతం లో అనుభవించిన కష్టాలగురించి గాని ఇతరులతో కలిసి పంచుకోకండి. అవి మీకు మంచి కన్నా చెడునే కలిగిస్తాయి మరియు అవి ఎవరికీ ఉయోగపడవు

పదవీ విరమణ తరువాత కొంత కాలం ముఖ్య మైన మీకు ఇష్టమైన ప్రదేశాలు సందర్శించండి మరియు రద్దీ ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు వెళ్ళకండి

మీరు సంపాదించిన దాని గురించి గాని మీ ఆస్తుల గురించి గాని ఇతరులతో చర్చించండి

మీ శరీరానికి సరిపడా వ్యాయామము మాత్రమే చేయండి

మీకు ః ఖ గాని గుండెకు సంబంధించిన ఇబ్బందులు ఉన్నట్లయితే తలక్రిందులుగా నిలబడకండి

ఎల్లప్పుడూ ప్రశాంతముగా ఉండండి మరియు ఎక్కువ ఒత్తిడి కి లోనవ్వకండి

భుజించిన వెంటనే నిద్రించకండి

ఇతరులకు అప్పు ఇవ్వకండి

రాబోవు తరాలకు ఉచిత సలహాలు ఇవ్వడం మానుకోండి

ఇతరుల సమయానికి విలువ ఇవ్వండి

అధిక సంపాదన కోసం ప్రయత్నించకండి

పగటి పూట మగత నిద్ర మానండి. రాత్రి పూట మంచి నిద్ర పడుతుంది

మీకు అనుకూలమైన ప్రదేశాన్ని ఎంచుకోండి . ఇతరుల ఏకాంతానికి ఆటంకం కలిగించకండి

మీరు ఏ విషయమైనా మీ భార్య తో సంప్రదించండి

మీ పదవీ విరమణ తరువాత వచ్చిన మీ సంపాదన మీ కోసం ఉంచుకోండి. మీ పిల్లలకు పంచకండి

మీరు వృద్ధుల గ్రూప్ లో జాయిన్ అవ్వండి కానీ వివాదాలకు దూరంగా ఉండటం మంచిది

మీకు నిద్ర రానప్పుడు ఇతరుల నిద్రను పాడుచేయకండి

రాజకీయాల గురించి చర్చించడం మానండి మరియు ఇతరుల55 మనోభావాలను గౌరవించండి

మీ ఆరోగ్యం గురించి మీరు ఎక్కువగా దిగులు చెందకండి

మీరు మీ భార్య తో గొడవలు పడకండి ఆమే మీకు ముఖ్య మైన ఆధారం

సమయం కుదిరినప్పుడు భగవంతుని కార్యక్రమాలకు వెళ్ళి రండి కానీ మూఢ భక్తులు గా మారకండి

ఒత్తిడి తగ్గించుకొని చిరునవ్వు తో జీవితాన్ని కొనసాగించండి.

కారు దగ్ధం-ప్రయాణికులు సురక్షితం

మహబూబ్నగర్, అక్టోబర్ 10 : నారాయణపేట జిల్లా మాగనూరు మండలం రోడ్డు క్యాంపు సమీపంలో గురువారం తెల్లవారు జామున నాలుగు గంటలకు కారు దగ్గమైంది.

ఆంధ్రప్రదేశ్లోని జగ్గయ్యపేట నుంచి మంత్రాలయానికి వెళుతున్న కారు ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. ఇంతలోనే కారు డోర్లు ఓపెన కావడంతో అందులో ప్రయాణం చేస్తున్నవారు సురక్షితంగా బయటపడ్డారు. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. ప్రమాదం జరిగినప్పుడు కారులో నలుగురు చిన్నారులు, ముగ్గురు పెద్దవారు ఉన్నట్టు తెలిసింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

అగ్నేయాసియా ప్రాంతంలో ఈ మైలురాయిని అందుకున్న మూడో దేశంగా భారత్

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : 2024 లో ట్రాకోమాను ప్రజారోగ్య సమస్యగా భావించి భారత ప్రభుత్వం నిర్మూలించిందని, ఆగ్నేయాసియా ప్రాంతంలో ఈ మైలురాయిని సాధించిన మూడో దేశంగా నిలిచిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన అధికారిక ధ్రువీకరణ పత్రాన్ని ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా ప్రాంతం, ప్రాంతీయ కమిటీ సమావేశంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని జాతీయ ఆరోగ్య మిషన్ అదనపు కార్యదర్శి మిషన్ డైరెక్టర్ శ్రీమతి ఆరాధన పట్నాయక్ కు డబ్ల్యుహెచ్ఒ ఆగ్నేయాసియా ప్రాంతీయ డైరెక్టర్ శ్రీమతి సైమా వాజేద్ అందజేశారు.

ట్రాకోమా అనేది కళ్ళను ప్రభావితం చేసే బాక్టీరియా సంక్రమణ వ్యాధి. ఇది క్లామిడియా ట్రాకోమాటిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ట్రాకోమా అంటువ్యాధి కిందకు వస్తుంది. ఇది సోకిన వ్యక్తుల కళ్ళు, కనురెప్పలు, ముక్కు లేదా గొంతు స్రావాల ద్వారా వ్యాపిస్తుంది, చికిత్స చేయకుండా వదిలేస్తే ఇది శాశ్వత అంధత్వానికి దారితీస్తుంది.

ట్రాకోమాను నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధిగా డబ్ల్యుహెచ్ఒ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 150 మిలియన్ల మంది ట్రాకోమాతో బాధపడుతున్నారని, వారిలో 6 మిలియన్ల మంది అంధత్వం లేదా దృష్టి లోపంతో బాధపడుతున్నారని డబ్ల్యూహెచ్ఓ అంచనాలు సూచిస్తున్నాయి.

1950-60 మధ్య కాలంలో దేశంలో అంధత్వానికి ట్రాకోమా ప్రధాన కారణం. భారత ప్రభుత్వం 1963 లో జాతీయ ట్రాకోమా నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. తరువాత ట్రాకోమా నియంత్రణ ప్రయత్నాలను భారతదేశ జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం (నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్ నెస్ - ఎన్ పిసిబి) లో విలీనం చేశారు.

1971 లో, ట్రాకోమా కారణంగా అంధత్వం 5% ఉండగా, నేడు, నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్ నెస్ అండ్ విజువల్ ఇంపెయిర్మెం ట్ (ఎన్ పిసిబివిఐ) కింద వివిధ జోక్యాల కారణంగా, ఇది 1% కంటే తక్కువకు పడిపోయింది. డబ్ల్యూహెచ్ఓ దేశమంతటా సేఫ్ (ఎస్ ఎ ఎఫ్ ఇ) వ్యూహాన్ని అమలు చేసింది, సేఫ్ లో ఎస్ అంటే సర్జరీ (శస్త్రచికిత్స) , ఎ అంటే యాంటీబయటిక్స్ వాడకం, ఎఫ్ అంటే ముఖశుభ్రత,ఇ అంటే పర్యావరణ శుభ్రతను స్వీకరించడాన్ని సూచిస్తుంది. ఫలితంగా 2017లో భారత్ ఇన్ఫెక్షిష్ ట్రాకోమా నుంచి విముక్తి పొందింది.అయినా , 2019 నుంచి 2024 వరకు భారతదేశంలోని అన్ని జిల్లాల్లో ట్రాకోమా కేసులపై నిఘా కొనసాగింది.

2021-24 నుండి ఎన్ పి సి బివిఐ కింద దేశంలోని 200 వ్యాధి ప్రభావిత జిల్లాల్లో నేషనల్ ట్రాకోమాటస్ ట్రిచియాసిస్ (టిటి మాత్రమే) సర్వే ను నిర్వహించారు. ఇది భారతదేశం ట్రాకోమాను ప్రజారోగ్య సమస్యగా పరిష్కరించినట్టు ప్రకటించడానికి డబ్ల్యూహెచ్ఓ నిర్దేశించిన ఆదేశం.

అన్ని నివేదికలను ఎన్ పిసిబివిఐ బృందం నిర్దిష్ట పత్రం రూపంలో సంకలనం చేసి తుది పరిశీలన కోసం డబ్ల్యు హెచ్ ఒ భారత కార్యాలయంతో పంచుకుంది. ట్రాకోమాకు వ్యతిరేకంగా సంవత్సరాల తరబడి పోరాడిన తరువాత, చివరికి డబ్ల్యూహెచ్ఓ భారతదేశం ప్రజారోగ్య సమస్యగా ట్రాకోమాను నిర్మూలించినట్టు ప్రకటించింది.

చైన్ స్నాచింగ్ దొంగ అరెస్టు.. 2తులాల పుస్తెలు రికవరీ..

ఆదిలాబాద్, అక్టోబర్10 : ఆదిలాబాద్ జిల్లా దంతనపల్లికి చెందిన చింతకింది లావణ్య మెడలోని రెండు తులాల బంగారపు పుస్తెలతాడు దొంగలించిన చైన్స్ స్నాచర్ మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రేండ్లగూడకు చెందిన బోర్లకుంట రాజేందర్ ను గురువారం అరెస్ట్ చేసి లక్షెట్టిపేట కోర్టులో హాజరు పర్చినట్లు స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. ఆ దొంగ నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడును, పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకునట్లు ఆయన చెప్పారు.

దంతనపల్లికి చెందిన లావణ్య భర్తతో కలిసి ఈనెల 3న మండలంలోని దేవునిగూడలో జరిగిన ఓ 21ఫస్ట్ ఫంక్షన్ కు వచ్చి వెళుతుండగా, ఆ దొంగ పల్సర్ వాహనంపై వచ్చి ఆమె మెడలోని 2 తులాల బంగారపు పుస్తెలతాడును దొంగలించాడన్నారు.

లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తమ హెడ్ కానిస్టేబుల్ భూక్య తుకారాం, కానిస్టేబుల్ కొత్తూరి భాస్కర్, సురేష్ చాకచక్యంగా నిందితున్ని గుర్తించి అరెస్ట్ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎస్.ఐని, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లను మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, లక్షెట్టిపేట సి.ఐ అల్లం నరేందర్ అభినందించారు.

ఎన్సీకి నలుగురు స్వతంత్రుల మద్దతు..

కాంగ్రెస్ సపోర్ట్ లేకుండా ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఆవిరయిన మెహబూబా ముఫ్తీ ఆశలు

శ్రీనగర్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జమ్ముకశ్మీర్ (అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచిన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ)కి నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. దీంతో జమ్ముకశ్మీర్లో మెజారిటీ పార్టీగా రాణించింది. కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీపై ఆధారపడకుండా సొంత బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి చేరింది. 90 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్సీ 42 సీట్లు, కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు గెలుచుకున్నాయి.

దీంతో కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లా సన్నద్ధమయ్యారు. కాగా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్యారే లాల్ శర్మ, సతీష్ శర్మ, చౌదరి మహ్మద్ అక్రమ్, డాక్టర్ రామేశ్వర్ సింగ్ తాజాగా ఎన్సీకి తమ మద్దతు ప్రకటించారు. దీంతో అసెంబ్లీలో మెజారిటీ మార్క్ అయిన 46 స్థానాలకు ఎన్సీ బలం పెరిగింది. ఈ నేపథ్యంలో కేవలం ఆరు స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సభ్యుల సపోర్ట్ లేకుండానే ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్సీకి వీలుంది. దీంతో జమ్ముకశ్మీర్లో కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారనున్నది.మరోవైపు

జమ్ము ప్రాంతంలో ఆధిపత్యం ప్రదర్శించిన బీజేపీ ఊహించినట్లుగానే 29 సీట్లు గెలుచుకున్నది. ముగ్గురు స్వతంత్రుల మద్దతుతో ఆ పార్టీ సంఖ్యా బలం 32కు చేరింది.

అయితే మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) ఈ ఎన్నికల్లో కుప్పకూలింది. 2014లో 28 స్థానాలు గెలిచిన ఆ పార్టీ ఈసారి దారుణంగా మూడు సీట్లలో మాత్రమే గెలిచింది. దీంతో జమ్ముకశ్మీర్లో హంగ్ ఏర్పడితే కింగ్మేకర్ కావాలని భావించిన మెహబూబా ముఫ్తీ ఆశలు ఆవిరయ్యాయి.

కేంద్ర మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన ఉద్యోగ సమాచార సంబంధిత ఉన్నత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం, కొలువుల కోసం విదేశాలకు వలస పోవడం అనే అంశాలకు సంబంధించిన ముఖ్య విషయాల పైన దృష్టిని సారించడానికి నిన్న న్యూ ఢిల్లీలో నిర్వహించిన ఒక ఉన్నత స్థాయి సమావేశానికి కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక, ఉద్యోగ శాఖ సహాయ మంత్రి శోభ కరంద్లాజే కూడా పాల్గొన్నారు.

దేశంలో ఉద్యోగ అవకాశాల కల్పనకు, విదేశాలలో ఉపాధి అవకాశాలకు సంబంధించిన సమాచారాన్ని సమీకరించడంతో పాటు బయటి దేశాలలో ఉద్యోగాల భర్తీకి తోడ్పాటును అందించే ఏజెన్సీల పర్యవేక్షణను పెంచడం, పరాయి దేశాలలో నౌకరీలను సంపాదించాలంటే అందుకు కావలసిన నైపుణ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, సమన్వయ పరచడాన్ని పటిష్టం చేయాలన్న ఉద్దేశంతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎమ్ఇఎ) తోను, నీతి ఆయోగ్ తోను చర్చోపచర్చలు సాగాయి.

ఉద్యోగాల కోసం, చదువుల కోసం ఇమిగ్రేషన్ చెక్ రిక్వైర్డ్ (ఈసీఆర్) నియమావళి వర్తించే దేశాలకు, ఈసీఆర్ నియమావళి అమలులో లేనటువంటి (ఔనీని- ఇఖఖీ) దేశాలకు వలస పోయే వారి తాలూకు సంపూర్ణ సమాచారాన్ని సేకరించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతైనా అవసరం అని మంత్రి డాక్టర్ మాండవీయ స్పష్టం చేశారు. అంతేకాకుండా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి, ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారు ఎంత మంది ఉన్నారనే అంశాలను గురించి సమగ్రంగా తెలుసుకోవడానికి నేషనల్ కెరియర్ సర్వీస్ (ఎన్సీఎస్) పోర్టల్, 'మై భారత్ ప్లాట్ఫార్మ్' , 'మదద్' పోర్టల్, 'ఈమైగ్రేట్' , 'ఈశ్రమ్' పోర్టల్స్ ను, ఇంకా స్టేట్ పోర్టల్స్ ను కలిపివేయాలని కూడా మంత్రి సూచించారు.

కొలువులకు సంబంధించి నటువంటి సమాచారాన్ని క్రోడీకరించడంలో పరిశ్రమ సంఘాలు కీలక పాత్రను పోషించ వచ్చని కూడా మంత్రి చెప్పారు. వివిధ మంత్రిత్వ శాఖల నుంచి ఉద్యోగ సంబంధ సమాచారాన్ని సంకలన పరచే పనిని పర్యవేక్షించే సంస్థ గా నీతి ఆయోగ్ కీలక పాత్ర ను పోషించగలుగుతుంది అని మంత్రి చెప్పారు.

విదేశాలలో నౌకరీలను ఇచ్చే సంస్థలతో ఒప్పందాలను నిర్దిష్ట ప్రమాణాలు కలిగి ఉండేవిగా తీర్చిదిద్దుకోవాలని, తత్సంబంధిత నియమావళి సమర్థంగా అమలు అవుతున్నదా అనే విషయంలో ప్రతిస్పందనలను సమీక్షించడానికి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్ట్నర్షిప్ అరేంజ్మెంట్స్ (ఎమ్ఎమ్పిఎ), ఇంకా సోషల్ సెక్యూరిటీ అగ్రిమెంట్స్ (ఎస్ ఎస్ఎ)ను సమీక్షించాలని చెప్పారు.

దేశంలో ఉద్యోగ సంబంధిత పోర్టల్స్ గురించిన వేరు వేరు అధ్యయనాలు ఏమి చెబుతున్నదీ నీతి ఆయోగ్ సమావేశం దృష్టికి తీసుకు వచ్చింది. ప్రభుత్వ పథకాలు, రంగాలకు సంబంధించిన ఉద్యోగ సమాచారాన్ని అంతటిని కూర్చడానికి ఒక ఏకీకృత వేదికను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని కూడా నీతి ఆయోగ్ పేర్కొంది.

సమాచారం పరంగా ప్రస్తుతం ఇప్పుడు ఉన్నటువంటి అంతరాలను భర్తీ చేయడానికి, ప్రత్యేకించి అసాంప్రదాయిక రంగంలో ఉన్న అంతరాలను పూడ్చడానికి; అంతేకాకుండా, ఉద్యోగ కల్పన కార్యక్రమాలకు, తత్సంబంధిత విధానాలకు ఊతాన్ని ఇచ్చే బహుళ రంగాల ఉద్యోగాల సమాచారాన్ని అందించే ఒక సమగ్ర పోర్టల్ ను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఈ సమావేశంలో చాటిచెప్పారు.

ఉద్యోగాలకు సంబంధించిన సమాచారంలో సమన్వయాన్ని బలపరచడం, బయటి దేశాలలో నౌకరీ అవకాశాలను విస్తరింప చేయడం, పరాయిదేశాలలో పని చేస్తున్న భారతదేశ శ్రామికులకు సురక్షను కల్పించడం.. ఈ అంశాలలో బలమైన నిబద్ధతను వ్యక్తం చేస్తూ ఈ సమావేశాన్ని ముగించారు. ప్రతిపాదించిన ఏకీకృత ఉద్యోగ సమాచార సంబంధ పోర్టల్ నౌకరీల డాటాను కేంద్రీకరించడంలో ఒక పనిముట్టుగా పని చేస్తుందన్న ఆశ తో పాటు 'ఈమైగ్రేట్' (వఓతిణతీజీబివ), ఎన్సీఎస్ ల ఏకీకరణ అంతర్జాతీయ కొలువుల బజారులను ఇప్పటితో పోలిస్తే మరింత ఎక్కువ అందుబాటులోకి తీసుకు రాగలదన్న ఆశాభావం కూడా వ్యక్తమైంది.

సదాశివపేట మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

సంగారెడ్డి అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోపూరి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో మునుముందు ప్రజలకు సంపూర్ణమైన స్వేచ్ఛ స్వాతంత్రాలతో కూడిన అభివృద్ధి జరుగుతుందని సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఆడపడుచులకు మరియు పట్టణ ప్రజలకు బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు తెలియజేస్తూ అభివృద్ధికి సంపూర్ణంగా కలిసికట్టుగా నిలబడతామని తెలియజేశారు. ఈ యొక్క బతుకమ్మ సంబరాల్లో సదాశివపేట మున్సిపల్ సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ ప్రముఖులు మరియు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖపై నాంపల్లి కోర్టులో కేటిఆర్ పరువునష్టం దావా

హైదరాబాద్ అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) ఎంఎల్ఏ, మాజీ మంత్రి కెటి.రామారావు మంత్రి కొండా సురేఖపై నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. తనకు, నటి సమంత రుత్ ప్రభుకు అక్రమ సంబంధం ఉందని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన కోర్టును ఆశ్రయించారు. అంతేకాక సురేఖకు లీగల్ నోటీసు కూడా పంపారు.

తెలంగాణ కథకులకు సాహిత్య అభిమానులకు విజ్ఞప్తి

బి.ఎస్. రాములుగారు విశాల సాహిత్య అకాడమి తరఫున 1998లో 'ఆధునిక కథా సరిత్సాగరం కరీంనగర్ జిల్లా కథలు' మొదటి సంపుటి వెలువరించారు. ఆ స్ఫూర్తితో అనేక జిల్లాల కథా సంకలనాలు వెలువడ్డాయి. వెలువడుతున్నాయి. కరీంనగర్ జిల్లా కథలు 4 సంపుటాలు వెలువడ్డాయి. 2003లో 'భారతీయ సాహిత్యం తెలుగు కథలు' పేరిట అత్యున్నత ప్రమాణాలతో రెగ్జిన్ బైండ్తో 18 ఉత్తమ కథలతో మరో సంకలనం వెలువరించడం జరిగింది.

"బి ఎస్ రాములు విశాల సాహితి కథా పురస్కార గ్రహీతల కథలతో సంకలనం

విశాల సాహిత్య అకాడమి వివిధ అంశాల గురించిన 195కి పైగా పుస్తకాలతో పాటు, 30కి పైగా కథా సంకలనాలు వెలువరించారు. 1998 నుంచి ఇటీవలి వరకు ప్రతియేటా 'బి ఎస్ రాములు విశాల సాహితీ కథా పురస్కారాలు' ఎంపిక చేసి రచయితలకు బహూకరిస్తూ వస్తున్నారు. ఇటీవలే తన 75వ పుట్టిన రోజు వేడుకను రోజంతా జరిగిన వినూత్న సాహితీ సదస్సు నిర్వహించిన బి ఎస్ రాములు గారు ఇప్పుడు 'బి ఎస్ రాములు విశాల సాహితీ కథా పురస్కార గ్రహీతల కథలు'తో పాటు, మరో 40 కథలు కలిపి 75 కథలతో ఒక తెలంగాణా కథా సంకలనం తీసుకు రావాలని నిర్ణయించారు. ఇవి పావు శతాబ్దం తెలంగాణ కథలకు ప్రతినిధి కథలుగా ఉండాలి.

పావు శతాబ్దపు తెలంగాణ కథల సంకలనం

ఇలా తెలంగాణా జన జీవితాన్ని చక్కగా ప్రతిబింబించే, తెలంగాణా కథకుల కథన నైపుణ్యానికి ప్రతినిధిగా నిలువగలిగే కథలు వేయాలన్నది ప్రచురణ కర్తల సంకల్పం. ఈ సంకలనంలో ప్రచురణకోసం, విశాల సాహితీ కథా పురస్కారం పొందిన తెలంగాణా రచయితలు, తాము 2000 - 24 మధ్య రాసిన కథలనుండి ఎంపిక చేయాలని లక్ష్యం. ప్రముఖ సంకలనాల్లో ఇదివరకే వచ్చిన కథలు కాకుండా తమ మిగతా ఉత్తమమైన కథలు సూచించగలరని మనవి. ఒక రచయితది ఒక కథ మాత్రమె తీసుకోవడం జరుగుతుంది. ఈ సంకలనం 2000-24 పాతికేళ్ల తెలంగాణ కథల సంకలనాలు మరిన్ని రావడానికి స్ఫూర్తి నిచ్చే విధంగా ఉండాలని ఆశయం. విశాల సాహితి అవార్డ్ పొందని ఇటీవలి యువ కథకుల కథలు కూడా కొన్ని ఎంపిక చేద్దాం.

సాహిత్య అభిమానులకు ప్రత్యేక కానుక

గత 25 ఏండ్లల్ల ఆయా తెలంగాణ రచయితలవి ఉత్తమోత్తమ కథగా మీరు ఏమి ఎన్నిక చేస్తారో చెప్పండి. ఆ కథ సంకలనంకు ఎంపికైతే ఆ సంకలనం మీకు బహుమతిగా ఆ రచయిత చేతులు మీదుగా అందుతుంది.

వాసిరెడ్డి నవీన్, సంగిశెట్టి శ్రీనివాస్, విశాలాంధ్ర, జ్వలిత, కొండపల్లి నిహారిణి, జూకంటి జగన్నాథం, తదితరులు వేసిన కథల సంకనాల్లో, జిల్లా కథా సంకలనాల్లో, వేస

జాతీయ రహదారుల పక్కన అవసరమైన సదుపాయాలను సమకూర్చే సంస్థలకు ఉద్దేశించిన 'హమ్ సఫర్ విధానాన్ని' ఆవిష్కరించిన కేంద్ర రహదారి రవాణా - హైవేల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : 'హమ్ సఫర్ విధానా'న్ని కేంద్ర రహదారి రవాణా – హైవేల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ న్యూ ఢిల్లీలో ఈ రోజు ప్రారంభించారు. జాతీయ రహదారులలో ప్రయాణించేందుకు మరింత అనుకూలతను కలుగజేయడంతో పాటు రహదారుల వెంబడి సదుపాయాలను అభివృద్ధి పరచడానికి మరింత జోరును జోడించే ఈ విధానం ప్రారంభ కార్యక్రమంలో రహదారి రవాణా, హైవేల శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ టమ్‌టా కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర రహదారి రవాణా – హైవేల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ మాట్లాడుతూ, సమాజంలో అంతగా ఆదరణకు నోచుకోనటువంటి స్థానిక వర్గాల వారికి ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం కలగనుందన్నారు. ఈ పథకం వినియోగదారులకు వారి ప్రయాణాన్ని సాఫీగాను, సురక్షితమైందిగాను, సుఖవంతమైందిగాను మార్చివేయడంలో సాయపడనుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విధానాన్ని పర్యావరణం, ఇంకా స్వచ్ఛత.. ఈ రెంటినీ దృష్టిలో పెట్టుకొని రూపొందించిన కారణంగా ఇది పరిసరాలకు మిత్రపూర్వకంగా ఉంటుందన్నారు. ఈ విధానాన్ని రూపొందించేటప్పుడు జల సంరక్షణ, భూ సంరక్షణ, వ్యర్థాల పునర్వినియోగం, సౌర శక్తిలపైన శ్రద్ధ వహించామని కూడా ఆయన అన్నారు.

ఈ విధానం అమలు ద్వారా తరచు ప్రయాణాలు చేసే యాత్రికులకు నాణ్యమైన సేవలు లభించేటట్లుగా జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిత్వ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ సూచించారు. ఇవే ఆశయాలతో అనేక సౌకర్యాలను భారత జాతీయ హైవేల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) చాలా హరిత హైవేలను ఏర్పాటు చేయనుందని ఆయన తెలిపారు.

జాతీయ రహదారుల పక్కన పెట్రోల్ పంపులను నడుపుతున్న యజమానులు వారి వారి పెట్రోల్ పంపుల వద్ద నియమాల ప్రకారం కనీస సౌకర్యాలు ఉండేటట్లు శ్రద్ధ వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ విధానం ముఖ్యోద్దేశం జాతీయ రహదారిలో ప్రయాణించే వ్యక్తులకు మెరుగైన అనుభూతి లభించేటట్లు చూడాలన్నదే. ఫుడ్ కోర్టు, కేఫెటీరియా, ఫ్యూయల్ స్టేషన్, విద్యుత్తు వాహనాలకు ఛార్జింగ్ సదుపాయం, వాహనాలను నిలిపి ఉంచడానికి అనువైన స్థలాలు, టాయిలెట్ ల సౌకర్యం, పసిపిల్లల సంరక్షణకు తోడ్పడే గది, ఏటీఎమ్, వాహనాల మరమ్మతు సదుపాయం, ఔషధ సేవలు వంటివి ఈ విధానంలో భాగంగా ఉన్నాయని ఆయన వివరించారు.

రహదారి రవాణా – హైవేల శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ టమ్‌టా మాట్లాడుతూ, శ్రీ నితిన్ గడ్కరీ మార్గదర్శకత్వంలో ఒకటిన్నర లక్షల కి.మీ. మేర జాతీయ రహదారులను వేయడమైందన్నారు. దేశంలో అనేక ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ మౌలిక సదుపాయల కల్పన సంబంధిత గతిని ప్రధాన మంత్రి దార్శనికతకు తోడు కేంద్ర రహదారి రవాణా – హైవేల శాఖ మంత్రి మార్గదర్శకత్వం మార్చివేస్తోందని కూడా శ్రీ అజయ్ టమ్‌టా అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఒక ప్రదర్శనను కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ, సహాయ మంత్రి శ్రీ అజయ్ టమ్‌టా లు సందర్శించారు.

ఈ విధానం నేషనల్ హైవేలు, ఎక్స్‌ప్రెస్ వే ల వెంబడి ఇప్పటికే సేవలను అందిస్తున్న వర్గాలకు తోడు త్వరలో ఆయా సేవలను అందించనున్న వర్గాల వారు సైతం మంచి ప్రమాణాలు కలిగిన, చక్కటి నిర్వహణకు పూచీ పడే, పారిశుధ్య ప్రధానమైన సదుపాయాల అండదండలు ప్రయాణికులకు లభించేటట్లుగా ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను కొనితేనుంది. తినుబండారాలు, ఫ్యూయల్ స్టేషన్, ఇంకా చికిత్సా కేంద్రాలకు చెందిన కేటగిరీలలో ఈ సరికే సేవలను అందిస్తున్న వర్గాలతో పాటు త్వరలో ఈ తరహా సేవలను అందించనున్న వర్గాలు కూడా హంసఫర్ విధానంలో భాగంగా వాటి పేరులను నమోదు చేసుకోవడానికి అర్హతను పొందనున్నాయి. సంబంధిత వర్గాలన్నింటికీ ప్రయోజనం కలుగజేయాలని ఈ విధానం లక్ష్యంగా పెట్టుకొంది. పేరులను నమోదు చేసుకొన్న సేవా ప్రదాత సంస్థలు ఇప్పటికే వాటికి ఉన్న అనుమతి తాలూకు పునరుద్ధరణ సంబంధిత రుసుముల రద్దు తాలూకు లాభాన్ని అందుకోవడంతో పాటు తమ (సంస్థల) ఉనికిని చాటే బోర్డులను ఏర్పాటు చేయడానికి జాతీయ రహదారుల పక్కన తగిన జాగాను కూడా పొందనున్నాయి. దీనికి అదనంగా, ఆయా వర్గాలు ఎన్‌హెఏఐ కి చెందిన 'రాజమార్గ యాత్ర' అనే మొబైల్ ఏప్ లో చోటును సంపాదించుకోగలుగుతాయి.

'హమ్ సఫర్' విధానం ప్రయాణికులకు మంచి ప్రమాణాలతో కూడిన, చక్కగా నిర్వహిస్తున్న, పరిశుద్ధత కలిగిన సౌకర్యాలను అందించనుంది. తరచు ప్రయాణించే వారికి, వారి సమీపంలో ఉన్న సేవా ప్రదాత సంస్థల వివరాలను – 'రాజ్ మార్గ్ యాత్ర' ఏప్ ద్వారా– అందిస్తారు. ఈ ఏప్ ఏవైనా అంశాలపై ప్రయాణికులు వారి అభిప్రాయాన్ని తెలియ జేయడానికి, వారు వినియోగించుకొనే సదుపాయాల విషయంలో అవి ఏ స్థాయి ప్రమాణాలలో ఉన్నదీ రేటింగును ఇవ్వడానికి వీలు కల్పిస్తుంది. పేర్లు నమోదు చేసుకొన్న సేవల ప్రదాత సంస్థలు మూడు లేదా అంతకు మించిన నగటు రేటింగును నిలబెట్టుకొనే పక్షంలో, పునరుద్ధరణ రునుము రద్దు సంబంధిత ప్రయోజనాన్ని అందుకో గలుగుతాయి.

తరచు ప్రయాణించే వారికి నాణ్యమైన సేవలను, సదుపాయాలను అందించడానికి గాను నమోదైన సేవల ప్రదాతల విషయంలో 'పర్యవేక్షణ, తనిఖీ' లకు సంబంధించిన కఠిన నియమాలను సైతం ఈ విధానం వివరించింది. ప్రాధికార సంస్థ నియమించిన థర్డ్ పార్టీ ఏజెన్సీ నియమిత కాలాల్లో తనిఖీలను నిర్వహిస్తుంది. సేవా ప్రదాత సంస్థల రేటింగుల సగటు మూడు నక్షత్రాల స్థాయి కన్నా కిందకు పడిపోతే గనుక ఇ-మెయిల్, ఎస్ఎమ్ఎస్ అలర్ట్ లను అందుకొంటాయి. ఆ కోవకు చెందిన సదుపాయాలను మరిన్ని ఎక్కువ సార్లు తనిఖీ లకు గురిచేయనున్నారు.

ప్రయాణికుల కోసం ఉన్నతమైన నాణ్యత కలిగిన సౌకర్యాలను అందించడం ద్వారా జాతీయ రహదారుల వెంట ప్రపంచ శ్రేణి సేవలను అందించడంలో 'హమ్ సఫర్ విధానం' మంచి ఫలితాలను ఇవ్వనుంది. దీనికి తోడు జాతీయ రహదారులను వాడుకొనే వర్గాలకు మొత్తం మీద యాత్రానుభవాన్ని మెరుగుపరుస్తుంది.

ఈ కార్యక్రమంలో పాలుపంచుకొన్న వారిలో మంత్రిత్వ శాఖ లో డైరెక్టర్ జనరల్, ప్రత్యేక కార్యదర్శి శ్రీ డి. సారంగి, ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్ శ్రీ సంతోష్ కుమార్ యాదవ్, మంత్రిత్వ శాఖ, ఎన్‌హెచ్‌ఏఐ, ఎన్ హెచ్‌ఎల్ఎమ్ఎల్ ల ఉన్నతాధికారులు, రహదారుల పక్కన సదుపాయాలను అభివృద్ధి పరచే సంస్థల ప్రతినిధులు, ఆతిథ్య వ్యాపార సంస్థలు, చమురు అమ్మకం వ్యాపార సంస్థలు, విద్యుత్తుతో నడిచే వాహనాలకు చార్జింగ్ ను సమకూర్చే వ్యాపార సంస్థలు, సలహాదారులు, విద్యా రంగ ప్రముఖులు ఉన్నారు.

దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

అమరావతి అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు భవానీలు పెద్ద సంఖ్యలో ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా ఆలయ అధికారులు ఐదు వరసుల్లో దర్శనానికి అనుమతిస్తున్నారు. దసరా సేవా కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి సారె, పట్టుచీర, సుమంగళ ద్రవ్యాలు సమర్పించారు. ఖడ్గమాలసేవ, కుంకుమ పూజలు, చండీయాగం ఇతర సేవలకు భక్తులు ప్రాధాన్యం ఇచ్చారు. కృష్ణానదిలో నీటి ఉధృతి దృష్ట్యా జలవిహారం ట్రయల్ రన్‌ను రేపటికి వాయిదా వేశారు. ఎమ్మెల్యే సుజనాచౌదరి(ఓఒం ూబీటీజీనిజీ అష్ట్రజీబీటష్ట్రజీతీఎ) అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఏపీ ఆర్టీసీ చైర్మన్ నారాయణ, ఎంపీ కలిశెట్టి అమ్మవిఆరిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

పచ్చ కామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది

-ప్రధాని మోదీ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

అమరావతి, అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఆమె.. అంతే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. పచ్చ కామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు ప్రధాని మోదీ తీరు ఉందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దేశంలో విద్వేషాలను రెచ్చగొట్టేది, కుల,మతాల మధ్య చిచ్చు పెట్టేది, విభజన రాజకీయాలు చేసేది బీజేపీనే అని విమర్శలు గుప్పించారు. కుట్ర రాజకీయాలకు కేరాఫ్ బీజేపీ అంటూ ఫైర్ అయ్యారు. మత రాజకీయాలకు జన్మస్థలం బీజేపీ అని అన్నారు.మతాన్ని కవచంలా అడ్డుపెటుకుని దర్జాగా దేశాన్ని దోచుకుంటన్నందంటూ విమర్శలు గుప్పించారు షర్మిల. దోస్తులకు నంపదను దోచిపెడుతూ.. కాంగ్రెస్‌ను విద్వేషాల ఫ్యాక్టరీ అని మోదీ అనడం, దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుందన్నారు. చావు తప్పి కన్ను లొట్టపోయినట్లుంది హర్యానాలో బీజేపీ విజయం అని షర్మిల సెటైర్లు వేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడినా.. ప్రజల మనసులో బలంగా నాటిన ప్రేమ, ఐక్యత సందేశం క్రమంగా ఉద్యమంగా, ఉప్పెనగా మారుతోందని బీజేపీ తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ.. ప్రజలను ప్రజల మనసులను గెలిచిందనే విషయాన్ని బీజేపీ గ్రహించాలన్నారు.నఫ్రత్ – మొహబ్బత్‌కు మధ్య జరిగిన యుద్ధంలో ప్రేమనే గెలిచిందన్నారు షర్మిల. జమ్మూకాశ్మీర్‌లో తెరుచుకున్న 'మొహబ్బత్ కి దుకాణ్' లు రేపటి రోజున దేశం మొత్తం తెరుచుకుంటాయన్నారు. మోదీ హఠావో.. దేశ్ బచావో అనే నినాదం నిజమవుతుందన్నారు. 10 ఏళ్లుగా దేశం వెలుగుతుందని పచ్చి అబద్ధాలు చెప్తున్న మోదీ.. 'విశ్వగురు కాదు.. విష పురుగు' అని ప్రజలకు అర్థం అవుతోందంటూ తీవ్ర వ్యాఖ్యాలు చేశారామె. విద్వేషాన్ని పెంచేది మోదీ.. ప్రేమను పంచేది రాహుల్ అని అన్నారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడులు చేస్తుంటే.. కుల, మతాల మధ్య విభజన తెచ్చి ఊచకోత కోస్తుంటే.. ఎదిరించిన గొంతుకలను, నక్సల్స్, టెర్రరిస్టులు, హిందూ వ్యతిరేకులుగా పోల్చుతుంటే.. హక్కుల పరిరక్షణకు, కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయం అని దేశం నమ్ముతుంది. ఈ నమ్మకమే 2029లో దేశాన్ని కాంగ్రెస్ నిలబెడుతుంది. ప్రధానిగా రాహుల్ గాంధీని దేశం చూస్తుంది. అన్ని వర్గాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. కాంగ్రెస్ అందించేది ఆవన్న హస్తం, వాడిపోవటానికి అతి చేరువలో ఉన్నది కమలం.' అంటూ తనదైన శైలిలో కామెంట్స్ చేశారు షర్మిల.

వైభవంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం- ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్, అక్టోబర్ 10 : రాజకీయాలకు అతీతంగా ఈ సారి దసరా పండుగ ఉత్సవాలు జరుపుకుందామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ డ బి అతిథి గృహంలో గురువారం నిర్వహించిన దసరా ఉత్సవ కమిటీ పత్రికా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సంవత్సరం దసరా ఉత్సవాలకు ఓ ప్రత్యేకత సంతరించుకుందని, ఎన్నో సంవత్సరాలుగా జిల్లా పరిషత్ మైదానంలో దసరా ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించేవారమని, ఈ ఉత్సవాల్లో ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం జరిగేదని తెలిపారు.

జిల్లా పరిషత్ మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి పార్కింగ్ ఏరియా కావడమే కాకుండా అక్కడ నిర్మాణపు పనులు జరుగుతున్న సందర్భంగా గత సంవత్సరం నుంచి ఈ వేడుకలు జిల్లా పరిషత్ మైదానంలో జరపడం లేదని ఆయన చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తొక్కిసలాటలాంటివి జరుగకుండా, విశాలమైన ప్రాంగణంలో దసరా ఉత్సవాలు జరుపుకోవాలని దసరా ఉత్సవ కమిటీలో నిర్ణయం తీసుకున్నామని, ఆ నిర్ణయానికి కట్టుబడి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఈ దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ, మున్సిపాలిటీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఘనంగా దసరా ఉత్సవాలు జరిగేందుకు ఏర్పాట్లు చేస్తారని పేర్కొన్నారు.

అతిథులు ఎవరు కూడా వేదిక మీద రాజకీయ ప్రసంగాలు చేయకుండా సూచించాలని ఆయన కోరారు. అందరూ సమన్వయంతో ఉత్సవాలు వైభవంగా జరిగేందుకు సహకరించాలని, ధార్మిక కార్యక్రమాల్లో ఏ వ్యక్తి, ఏ రాజకీయ పార్టీ ప్రమేయం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ దసరా ఉత్సవాలు కొత్త ఒరవడికి నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కమిటీ సభ్యులతో దసరా ఉత్సవాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, బురుజు సుధాకర్ రెడ్డి, డాక్టర్ మురళీధర్ రావు, చంద్రయ్య ,కె.ఎస్ రవికుమార్, అంజయ్య, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మోహన్ యాదవ్, మాల్యాద్రి రెడ్డి, లక్ష్మీకాంత్ సారంగి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా మృతిపట్ల వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంతాపం

అమరావతి అక్టోబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: భారతీయ పరిశ్రమలో అత్యంత ప్రముఖుల్లో ఒకరైన దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతిపట్ల వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దేశ పారిశ్రామిక రంగానికి నిజమైన ఐకాన్ రతన్ టాటా అని ప్రశంసించారు. సమాజంకోసం, దేశ నిర్మాణానికి రతన్ టాటా అందించిన సహకారం, సేవలు స్ఫూర్తిదాయకమని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌లో 500 కిలోమీటర్ల రహదారులకు శంకుస్థాపన, పలు పథకాలు ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : మధ్యప్రదేశ్‌లోని బేరుందాలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిన గ్రామీణ స్వయం ఉపాధి కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఆవాస్ సఖి మొబైల్ యాప్‌ను మంత్రి ప్రారంభించారు. 18 రాష్ట్రాల్లో 100 కమ్యూనిటీ మేనేజ్డ్ ట్రైనింగ్ సెంటర్ (సిఎంటిసి)లను ప్రారంభించారు. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన కింద కొత్తగా 500 కిలోమీటర్ల రహదారులకు శంకుస్థాపన, గ్రామ్ సడక్ సర్వే, ప్లానింగ్ టూల్ ను మంత్రి ప్రారంభించారు. మధ్యప్రదేశ్‌లో కొత్తగా 5 ఆర్ఎస్ఈటీఐ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. సమావేశంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ యాదవ్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ కమలేష్ పాశ్వాన్, మధ్యప్రదేశ్ పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ప్రహ్లాద్ పటేల్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శి శైలేష్ కుమార్, మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, నేటి నుంచి దేశవ్యాప్తంగా కచ్చా గృహాల సర్వే ప్రారంభమవుతుందని, 2018లో పక్కా గృహాల జాబితాలో మిగిలిపోయిన వారి పేర్లను ఇప్పుడు చేర్చనున్నట్లు తెలిపారు. ఈ సర్వే 6 నెలల్లో పూర్తవుతుందని, అర్హత కలిగిన లబ్దిదారులందరి పేర్లు జాబితాలో ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఫోన్, మోటార్ సైకిల్, స్కూటర్ ఉన్నప్పటికీ వారి పేర్లను కూడా ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో చేర్చనున్నట్లు ఆయన తెలిపారు. లాడ్లీ బెహనాతో పాటు లఖ్‌పతి దీదీ పథక ప్రచారం కూడా దేశవ్యాప్తంగా నడుస్తుందని మంత్రి అన్నారు. లఖ్‌పతి దీదీ అంటే ప్రతి దీదీ నెలకు రూ.10 వేలకు పైగా ఆదాయాన్ని పొందాలి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం నిర్విరామంగా పనిచేస్తోంది. గతంలో రూ.10 వేలు సంపాదించే వారు మాత్రమే ఆవాస్ యోజనకు అర్హులు, కానీ ఇప్పుడు నెలకు రూ.15 వేలు ఆదాయం ఉన్నప్పటికీ, ఆవాస్ యోజనలో పేరు చేర్చారు.

లఖ్‌పతి దీదీ కార్యక్రమానికి రూ.100 కోట్లు కేటాయించారు. 2.5 ఎకరాల వరకు సాగుభూమి, 5 ఎకరాల వరకు సాగులేని భూమి(ఖుష్కి భూమి) ఉన్న రైతులు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి అర్హులు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర మంత్రివర్గం రోజువారీ నిర్ణయాలు తీసుకుంటుంది. విదేశీ చమురు దిగుమతుల కారణంగా పడిపోతున్న సోయాబీన్ ధరలను ఎదుర్కోవడానికి, భారత ప్రభుత్వం దిగుమతి చేసుకున్న చమురుపై 27.5 శాతం పన్నును విధించనుంది. దేశీయ సోయాబీన్ ధరలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. మధ్యప్రదేశ్‌లో సోయాబీన్స్ ను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మధ్యప్రదేశ్ ఇప్పటికే పెసర పంట మొత్తాన్ని కొనుగోలు చేసింది. అదనంగా, బాస్మతి బియ్యంపై కనీస ఎగుమతి రేటును రద్దు చేశారు, ఇది విదేశీ ఎగుమతి, ధరల పెరుగుదలకు అనుమతిస్తుంది.

అన్నదాతల కోసం ప్రభుత్వం పప్పుధాన్యాలు, మినుములు, కందిపప్పును కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం, 109 కొత్త విత్తన వంగడాలను విడుదల చేయడం సహా పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రబీ పంటకు కనీస మద్దతు ధర ప్రకటించబోతున్నారు. నా దృష్టిలో, రైతులకు సేవ చేయడం దేవుని ఆరాధనతో సమానం అని మంత్రి అన్నారు. సెహోర్ జిల్లా కూడా వెనుకబడదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం చేస్తాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి 3 లక్షల 68 వేల ఇళ్లను పేదలకు మంజూరు చేశాం, వాటిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి అన్నారు. మీకు సేవ చేయడమే నా జీవిత ధ్యేయం. కేంద్ర ప్రభుత్వం మధ్యప్రదేశ్ కు ఏం చేయాలో అంతా చేస్తుంది. ప్రధాని నాయకత్వంలో పేదలకు సేవ చేస్తూనే ఉంటామని, వ్యవసాయం కూడా పురోగమిస్తుందని అన్నారు. ఇది మీ ఆదాయాన్ని రెట్టింపు చేస్తుందని అన్నారు. మరిన్ని సీఎం ప్రభుత్వ పాఠశాలలను తెరుస్తామని చెప్పారు. ప్రభుత్వం తునికాకు పై బోనస్ ఇచ్చినందుకు మంత్రి అభినందించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

దిబ్రుగఢ్ రిక్షా కార్మికులు, లాగుడు బళ్ళ కార్మికులతో సర్బానంద్ సోనోవాల్ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : దిబ్రుగఢ్ లో ఈరోజు జరిగిన ఒక కార్యక్రమంలో ఓడరేవులు, నౌకావాణిజ్యం, జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద్ సోనోవాల్ శ్రామిక సోదరులతో సమయం గడిపారు. రిక్షా కార్మికులు, లాగుడు బళ్ళవారు సహా శ్రామిక సోదరులతో ముచ్చటించిన దిబ్రుగఢ్ 'ఎల్ ఎస్ సీ' నియోజకవర్గ పార్లమెంటు సభ్యుడు శ్రీ సోనోవాల్, అనంతరం వారితో కలిసి పూరీ-కూరను ఆస్వాదించారు.

ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి, ''అందరికీ సమాన అవకాశాలూ, సమాన గౌరవం అనే అంత్యోదయ సూత్రం మార్గదర్శనంగా, నరేంద్ర మోదీ ప్రభుత్వం సమాజంలోని ప్రతి వ్యక్తినీ సాధికారులను చేయాలని భావిస్తోంది. స్థానిక ఆర్థిక వ్యవస్థ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నడవడంలో మీ శ్రమకూ భాగముంది. దుర్గాపూజ పవిత్ర సమయంలో, ఆహ్లాదకరమైన శరదృతువులో ఈ విధంగా మిమ్మలందరినీ కలుసుకోవడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. శ్రామిక సోదరులతో పూరీ-కూర కలిసి భుజించడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది, నా బాల్య స్మృతులను జ్ఞప్తికి తెచ్చింది" అన్నారు.

కేసీఆర్ పాలనలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత : ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, అక్టోబర్ 10 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలన సాగించిన సమయంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసిందని, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అలాంటి పరిస్థితులు లేవని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిఅన్నారు. గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల పట్టణంలోని దేవి స్నేహయూత్ నెలకొల్పిన అమ్మవారి మండపంలో దుర్గమాతను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం చేర్యాల కుడి చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో దేవాలయాల అభివృద్ధి పాలకులు నిధులు మంజూరు చేయలేదని అదే కేసీఆర్ పాలనలో దేవాలయాలకు నిధులు మంజూరు చేసి భక్తులకు వసతులు కల్పించినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి బతుకమ్మకు విడదీయరాని బంధం ఉందని, తొలి, మలి దశ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో గొప్పదని అన్నివర్గాలు ఎలాంటి భేషజాలు లేకుండా పువ్వులకు పూజలు చేసే పండుగ బతుకమ్మగా అభివర్ణించారు. బతుకమ్మ స్ఫూర్తితో చేర్యాల ప్రాంత వాసుల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ సాధించుకుందామన్నారు.

టీడీపీలో చేరిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు

అమరావతి, అక్టోబర్ 10 : రాజ్యసభ మాజీ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, బీదా మస్తాన్‌రావు టీడీపీలో చేరారు. ఇప్పటికే వైసీపీకి గుడ్‌బై చెప్పిన ఆ ఇరువురు నేతలు రాజ్యసభ సభ్యత్వాన్ని సైతం వదులుకున్నారు.

ఈ నేపథ్యంలో బుధవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

మాజీ ఎంపీలు వెంకటరమణ, మస్తాన్ రావుకు పసుపు కండువాలు కప్పిన సీఎం చంద్రబాబు వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ కొల్లు రవీంద్ర, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

అహ్లాదకరంగా పార్కుల అభివృద్ధి : ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్, అక్టోబర్ 10 : కాలనీలు, బస్తీలలోని ఖాళీ ప్రదేశాలను అహ్లాదకరమైన పార్కులుగా తీర్చిదిద్దామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బాలాజీనగర్ కాలనీలో ఫ్రీడమ్ అయిల్ సంస్థ సహకారంతో అభివృద్ధి చేస్తున్న పార్కు పనులను ఎమ్మెల్యే కృష్ణారావు, ఫ్రీడం అయిల్ సంస్థ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో ప్రజల అవసరాల కోసం ఆహ్లాదకరమైన పార్కులుగా తీర్చిదిద్దుతున్నామని, పనులు పూర్తి కాగానే ప్రారంభిస్తామని చెప్పారు.

ఆయా కాలనీలలోని ఖాళీ ప్రదేశాలను పార్కులుగా, క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. బాలాజీనగర్ కాలనీలో ప్రజల కోసం పార్కును అభివృద్ధి చేసిన ఫ్రీడం అయిల్ సంస్థను అభినందించాడు. ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో డీఈ శ్రీదేవి, ఏఈ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, స్థానిక నేతలు ప్రభాకర్‌గౌడ్, వెంకట్‌రావు, యెట్టయ్య, అంజిరెడ్డి, ప్రభు, సుభాష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ఆరోగ్యరెడ్డి, రమణ, తిమ్మారెడ్డి, బొట్టు విష్ణు,

జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా : అంతిరెడ్డి రాజిరెడ్డి

నిజామాబాద్, అక్టోబర్ 10 : జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రథసారథి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో కీలకంగా పని చేసిన జిల్లాలోని సీనియర్ పార్టీ నేతలను నామినేటెడ్ పదవులు వరిస్తున్నాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అంతిరెడ్డి రాజారెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. హైదరాబాదులో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అంతిరెడ్డి రాజా రెడ్డికి మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేశానని చెప్పారు. కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు తప్పకుండా ఉంటుందని అందుకు నా పదవే నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమమని అన్నారు.

రెండ్లగూడవాసికి ఎస్జీటీ టీచర్ ఉద్యోగం..

ఆదిలాబాద్, అక్టోబర్10 : మంచిర్యాల జిల్లా జన్నారం మండలములోని రేండ్లగూడకు చెందిన చెట్పల్లి వనజ ఎస్జీటీ టీచరు ఉద్యోగం పొందింది. ఆ గ్రామానికి చెందిన రైతు చెట్పల్లి శంకరయ్య, సతవ్వ దంపతులు కుమార్తె వనజ మండలంలోని రేండ్లగూడ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుంచి 7వ తరగతి, కిష్టాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంది.

ఇంటర్మీడియట్, డిగ్రీ మండల కేంద్రంలోని కరిమల జూనియర్ కాలేజ్ లోను, వికాస్ డిగ్రీ కళాశాలలో చదువుకుంది. నిజామాబాద్ లోని ప్రభుత్వ డైట్ కాలేజీలో డీఇడీ, కరీంనగర్ జిల్లా చొప్పదండిలోని శ్రీగిర్వాణ కాలేజీలో బీఈడీ మంచి మార్కులతో ఉత్తీర్ణురాలైంది.

ఆ తర్వాత డీఎస్సీ రాసి, ఆ డీఎస్సీలో 74.60 మార్కులు పొంది, జిల్లాస్థాయిలో 85వ ర్యాంకు సాధించింది. దీంతో ఆమె ఎస్.జి.టి టీచర్ ఉద్యోగానికి ఎంపికై, టీచర్ నియామక పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆమె అందుకుంది. ఈ సందర్భంగా ఆమెను మిత్రులు, పలువురు అభినందించారు.

అఖిల భారత ఆయుర్వేద సంస్థ ఏడో స్థాపక దినోత్సవానికి హాజరైన రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : నిన్న న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత ఆయుర్వేద సంస్థ (ఏఐఐఏ) ఏడో స్థాపక దినోత్సవంలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ... ప్రపంచంలో అతి ప్రాచీన వైద్య విధానాల్లో ఆయుర్వేదం ఒకటి అని అన్నారు. ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన వెల కట్టలేని బహుమతి ఆయుర్వేదమని ఆమె అన్నారు. ఆయుర్వేద వైద్య పద్ధతి మనస్సుకు, శరీరానికి, ఆత్మకు మధ్య సమతుల్యతకు ప్రాధాన్యం ఇస్తూనే సంపూర్ణ ఆరోగ్య సూత్రాన్ని పాటిస్తోందని రాష్ట్రపతి అన్నారు.

మన పరిసర ప్రాంతాలలో పెరుగుతున్న మొక్కలకు, వృక్షాలకు గల వైద్య విలువ మనకు ఎప్పటి నుంచో తెలుసుననీ, వాటిని మనం ఉపయోగించుకుంటూ వస్తున్నామనీ రాష్ట్రపతి అన్నారు. ''ఆదివాసీ సమాజంలో ఔషధీయ మొక్కలతో పాటు మూలికల తాలూకు జ్ఞాన పరంపర మరింత అధికం. అయితే ఆధునికత వైపు సంఘం మొగ్గ ను చూపి, ప్రకృతికి దూరంగా కదలిపోయింది. ఈ కారణంగా, మనం సాంప్రదాయిక జ్ఞానాన్ని వినియోగించుకోవడం మానేశాం. ఇంటి చిట్కాలను అవలంబించే కన్నా వైద్య నిపుణుల వద్దకు పోయి మందులను తీసుకోవడం సులభతరమైపోయింది. ప్రస్తుతం ప్రజలలో అవగాహన పెరుగుతోంది. ఇప్పుడు, సమీకృత వైద్యం అనే ఆలోచనకు ప్రపంచమంతటా జనాదరణ లభిస్తోంది. వేర్వేరు వైద్య విధానాలు ఒకదానికి మరొకటి సహాయకారిగా ఉంటూ, ప్రజలకు స్వస్థతను సమకూర్చడంలో తోడ్పడుతున్నాయి'' అని రాష్ట్రపతి అన్నారు.

ఆయుర్వేద వైద్య విధానంపై తరతరాలుగా నమ్మకం ఉందని రాష్ట్రపతి అన్నారు. "ఈ విశ్వాసాన్ని కొందరు అనుకూలంగా మలచుకొని, అమాయక ప్రజలను వోనం చేస్తున్నారు. వారు తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడంతో పాటు అబద్ధపు వాదనలను లేవదీస్తుంటారు. దీంతో ఇటు ఆరోగ్యపరంగా, అటు డబ్బు పరంగా ప్రజలకు నష్టం కలగడమే కాకుండా ఆయుర్వేదానికి అపఖ్యాతి కూడా కలుగుతోంది" అని రాష్ట్రపతి అన్నారు. "అర్హులైన వైద్యులు చాలా మంది సమాజానికి కావాలి. ఇదే జరిగితే, చదువుకోని వైద్యుల వద్దకు ప్రజలు వెళ్లడం మానేస్తారు" అని ఆమె అన్నారు. గత కొన్ని సంవత్సరాలలో, ఆయుర్వేద కళాశాలల, ఆయుర్వేద విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిన సంగతి తెలిసి రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. రాబోయే కాలాల్లో, యోగ్యత గల వైద్యులు అందుబాటులో ఉంటారన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.

ఆయుర్వేద వికాసం మానవులకు ఒక్కరికే ప్రయోజనకరం కాదనీ, దానివల్ల పశువులకు, పర్యావరణానికి కూడా మేలు కలుగుతుందని రాష్ట్రపతి అన్నారు.

చాలా మొక్కలు, వృక్షాలు అంతరించి పోతున్నాయనీ, దీనికి కారణం వాటి ఉపయోగాల గురించి మనకు తెలియక పోవడమేనన్నారు. వాటి ప్రాధాన్యాన్ని తెలుసుకుంటే, మొక్కలను, వృక్షాలను మనం రక్షిస్తామని రాష్ట్రపతి అన్నారు.

తమ వైద్య విధానమే అత్యుత్తమమైందంటూ వివిధ విధానాలకు చెందిన వైద్యులు వాదిస్తారని రాష్ట్రపతి అన్నారు. వారిలో వారికి ఆరోగ్యకరమైన పోటీ ఉండడం మంచిదేననీ, అయితే ఒకరిని మరొకరు విమర్శించాలని చూడకూడదని ఆమె హితవు పలికారు. "భిన్న వైద్య విధానాలకు చెందిన వారి మధ్య సహకార భావన ఉండాలి. మనందరి ధ్యేయమల్లా రోగులకు స్వస్థతను సమకూర్చడం ద్వారా మంచిని చేయాలన్నదే. మనమంతా 'సర్వే సంతు నిరామయా:' (ప్రతి ఒక్కరు రోగాలు, వ్యాధుల బారిన పడకుండా ఉండాలి) అని ప్రార్థిస్తుంటాం" అని రాష్ట్రపతి అన్నారు.

పరిశోధనలను కొనసాగిస్తూ, మందుల నాణ్యతను పెంచుకోవడం ద్వారా ఆయుర్వేదానికి ప్రాధాన్యం తగ్గకుండా చూడాలని రాష్ట్రపతి అన్నారు. అలాగే ఆయుర్వేద విద్య బోధన సంస్థలకు సాధికారితను కల్పించాల్సిన అవసరం కూడా ఉంది అని ఆమె అన్నారు. సంప్రదాయ విద్యను ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో జత పరచి అఖిల భారత ఆయుర్వేద సంస్థ ఆయుర్వేద వైద్యం, విద్య, పరిశోధనలతో పాటు మొత్తంమీద ఆరోగ్య సంరక్షణ రంగంలో స్వల్ప కాలంలో తనకంటూ ఒక ముఖ్య స్థానాన్ని సంపాదించుకొందని తెలుసుకొని రాష్ట్రపతి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పండుగ పూట విషాదం..

కరీంనగర్,అక్టోబర్ 10 : పెళ్లయ్యి ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చిన ఓ యువతి ప్రేమ మోజులో పడి చివరికి ప్రియుడి ప్రాణాలు గాలిలో కలిసేందుకు కారణమైంది. బతుకమ్మ పండుగ వేళ తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీ హనుమాన్ నగర్లో చోటు చేసుకుంది.

టూటౌన్ సీఐ ప్రసాద్రావు, యువకుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సెక్టార్- 3 డిస్పెన్సరీలో స్కావెంజర్గా పనిచేస్తున్న వడ్డాది కుమార్ టీ2 క్వార్టర్లో నివాసముంటున్నాడు. అతని కుమారుడు గోదావరిఖని సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో స్కావెంజర్గా పనిచేస్తున్న వినయ్ (27). బాపూజీనగర్కు చెందిన పెళ్లయిన యువతి అంజలీతో ప్రేమలో పడ్డాడు.

ఈ విషయంలో అంజలీ భర్త కుటుంబ సభ్యులు వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసుల సమక్షంలోనే ప్రేమించిన యువకుడితో ఉంటానని చెప్పింది. ఆపై ప్రియుడిని పెళ్లి చేసుకుని మూడు నెలలుగా ఇరువురు యైటింక్లయిన్ కాలనీలోని హనుమాన్ నగర్లో ఇల్లు అద్దెకు తీసుకొని కాపురం పెట్టారు.

ఈ క్రమంలో ఈరోజు అంజలీకి తన అన్న ఫోన్ చేసి కాలనీకి వచ్చానని, ఒకసారి చూసి వెళ్తానని చెప్పడంతో ఇంటి అడ్రస్ను తెలియజెసింది. పథకం ప్రకారం.. అంజలీ మాజీ భర్తతో కలిసి వచ్చిన అన్న ఇంట్లో మాట్లాడుకుంటూనే వినయ్ కుమార్పై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నాశనం : వైఎస్ జగన్

అమరావతి, అక్టోబర్ 10 : ఏపీలో గడిచిన నాలుగు నెలలకాలంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. విద్యా, వైద్యరంగాలను భ్రష్టుపట్టించారని విమర్శించారు. రేవల్లె నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో చంద్రబాబు అబద్ధాలతో పోటీ పడలేకపోయామని అన్నారు.

అబద్ధాలు చెప్పినా ఈరోజు ప్రజల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉందేదని పేర్కొన్నారు. ఇప్పటికే లక్షన్నర పెన్షన్లు కట్ చేశారని దుయ్యబట్టారు. రెడ్బుక్ పాలన తీసుకొచ్చి ప్రజలను భయపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజానికం చంద్రబాబు మోసాలను గమనించి తిరుగబడుతున్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరని జోస్యం చెప్పారు.

వైసీపీ హయాంలో లంచాలు లేకుండా పథకాలను అందించామని పేర్కొన్నారు. కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని అన్నారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైసీపీకి దక్కుతుందని అన్నారు.

'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయండి.. కేరళ అసెంబ్లీ తీర్మానం

తిరువనంతపురం, అక్టోబర్ 10 : దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ కోరింది. ఈ ప్రతిపాదన అప్రజాస్వామ్యమని ఆరోపించింది. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. కేరళ అసెంబ్లీ ఈ మేరకు గురువారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కేరళ సీఎం పినరయి విజయన్ తరపున ఆ రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ఎంబీ రాజేష్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన దేశంలోని సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. 'ఈ ప్రతిపాదన అప్రజాస్వామికం. దేశంలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యాలను దెబ్బతీసే ప్రయత్నం. ఖర్చులను తగ్గించడానికి, సులభతరమైన పాలనను నిర్ధారించడానికి సులభమైన మార్గాలున్నాయి. రాజ్యాంగంలోని ప్రధానమైన సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేయడం, ప్రజల హక్కులను సవాలు చేయడం, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక స్వపరిపాలన హక్కులను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన ఉంది' అని అన్నారు.

కాగా, 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన అధికార కేంద్రీకరణకు దారితీస్తుందని మంత్రి ఎంబీ రాజేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కేంద్రీకృత, ఏకీకృత పరిపాలనా వ్యవస్థను అమలు చేయడానికి బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఎజెండాలో ఇది ఒక భాగమని ఆయన ఆరోపించారు. మరోవైపు కేరళ అసెంబ్లీలో బీజేపీకి ఒక్క శాసనసభ్యులైనా లేరు. అలాగే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు వ్యతిరేకంగా తీర్మానం చేసిన మొదటి రాష్ట్ర అసెంబ్లీగా కేరళ నిలిచింది.

రైస్ పుల్లింగ్ పేరుతో రూ. 25 లక్షలు బురిడీ

హైదరాబాద్, అక్టోబర్ 10 : రైస్ పుల్లింగ్ వ్యాపారంలో భారీగా సంపాదించవచ్చంటూ నమ్మించి నగరానికి చెందిన ఒక వ్యక్తిని రూ.25 లక్షలు మోసం చేసిన ముఠాను నార్త్జోన్ టాస్క్ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ సుధీంద్ర కథనం ప్రకారం.. ఓల్డ్ అల్వాల్కు చెందిన పగిడిమర్రి శివ సంతోష్కుమార్, చిత్తూరుకు చెందిన గొల్లురు మంజునాథ్రెడ్డి, కర్ణాటకకు చెందిన ప్రతాప్ అలియాస్ రవీందర్ ప్రసాద్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. తమ వద్ద ఉన్న రాగి పాత్రకు విశేష శక్తులు ఉన్నాయని, దీనికి మార్కెట్లో భారీ డిమాండ్ ఉందంటూ అమాయకులను నమ్మిస్తున్నారు. ఈ రాగి పాత్ర వద్ద బియ్యం గింజలు పెడితే.. ఆ బియ్యం గింజలను ఆ పాత్ర లాగేసే పద్ధతినే రైస్ పుల్లింగ్ అంటారు.

ఇదిలాఉండగా.. ఈ ముఠా బాధితుడైన శశికాంత్ను సంప్రదించి, తమ వద్ద ఉన్న రాగి పాత్ర చాలా శక్తివంతమైనదని, ఎక్కడ అమ్మినా మనకు రూ. 10 కోట్లు వస్తాయని, ముందుగా దీనిని టెస్ట్ చేయించి రిపోర్టు మన వద్ద పెట్టుకోవాలంటూ నమ్మించారు. తమది అఫ్రీంచస్ అండ్ రిసెర్చ్ కంపెనీ అని.. శివ సంతోష్ను అందులో పనిచేస్తున్న ఉద్యోగిగా పరిచయం చేశారు.

డీఆర్డీఓలో పాత్రను స్కానింగ్ చేయించాలని, అందుకు డీఆర్డీఓలో సైంటిస్ట్గా పనిచేసే ప్రతాప్ మనకు సహకరిస్తాడంటూ బాధితుడికి నచ్చజెప్పారు. వీరి మాటలు నమ్మిన బాధితుడు రూ. 25 లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత డీఆర్డీఓలో పరీక్షలు పూర్తయ్యాయి.. మరో రూ. 23 లక్షలు కావాలంటూ డిమాండ్ చేశారు. దీంతో బాధితుడికి వీరి వ్యవహారంపై అనుమానం వచ్చి.. మహంకాళి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన నార్త్జోన్ టాస్క్ఫోర్స్ బృందం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.25 లక్షల నగదు, రాగి పాత్రను స్వాధీనం చేసుకున్నారు.

ప్రధానమంత్రి ఆశయాల మేర పౌష్టికాహార భద్రత సాధన దిశగా ముందడుగు

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : జులై 2024 నుంచి డిసెంబర్ 2028 వరకూ 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన' సహా అన్ని ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఫోర్టిఫైడ్ రైస్ (బలవర్ధక బియ్యం) ఉచిత పంపిణీ, ఇతర సంక్షేమ పథకాల కొనసాగింపునకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకాలు ప్రస్తుతం అమలవుతున్న విధానాల్లోనే కొనసాగుతాయి.

ఆహార సబ్సిడీలో భాగంగా భారత ప్రభుత్వం 100 శాతం నిధులు సమకూర్చుతుండడంతో, పీఎంజీకేవైఏ ద్వారా బియ్యంలో పోషకాల చేరిక కేంద్రీయ పథకంగా కొనసాగుతుంది. తద్వారా ఏకీకృత వ్యవస్థల ద్వారా పథకం అమలు సాధ్యపడుతుంది.

మన దేశంలో పోషకాహార భద్రత ఆవశ్యకత గురించి 75వ స్వాతంత్ర దినోత్సవంలో ప్రధాని చేసిన ప్రసంగానికి అనుగుణంగా, రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపం వంటి వాటిని సరిదిద్దేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అనేక పథకాలు అమలవుతున్నాయి. 'లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ' (టీపీడీఎస్) ద్వారా 'బలవర్ధక బియ్యం' పంపిణీ, 'సమీకృత శిశు సంరక్షణ సేవలు-ఐసీడీఎస్', 'పీఎం పోషణ్' (పూర్వ ఎండీఎం పథకం), ఇతర సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయి. మార్చి 2024 నాటికల్లా దేశం మొత్తంలో దశలవారీగా బలవర్ధక బియ్యం పథకం అమలు చేయాలని ఆర్థిక వ్యవహారాల కేంద్ర కమిటీ సిఫార్సు చేసింది. మూడు-దశల పథకం అమలు పూర్తవ్వడంతో 2024 మార్చ్ నాటికి, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందరికీ బలవర్ధక బియ్యం పంపిణీ లక్ష్యాన్ని చేరుకున్నట్లయింది.

2019-2021 మధ్య కాలంలో చేపట్టిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్ హెచ్ఎన్-5) అధ్యయనం ప్రకారం- వయసు, ఆదాయాలకి సంబంధం లేకుండా భారతదేశంలో రక్తహీనత సమస్య తీవ్రంగా ఉందనీ, పిల్లలతోపాటు స్త్రీపురుషులను ప్రభావితం చేస్తోందని తేలింది. ఇనుము ధాతు, బీ-12, ఫోలిక్ యాసిడ్ లోపాలు, వీటితోపాటు విటమిన్లు, ఖనిజాల లోపం కూడా ఉందని తేలింది. ఈ లోపాలు ప్రజల ఆరోగ్యం, ఉత్పాదకతలపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్నాయి.

రక్తహీనత, సూక్ష్మపోషక లోపాల సమస్య పరిష్కారం కోసం ఆహారంలో అదనపు పోషకాలను చేర్చడం- ప్రపంచ వ్యాప్తంగా సమర్థమైన, సురక్షితమైన పద్ధతిగా గుర్తింపు పొందింది. 65 శాతం భారతీయుల సంప్రదాయ ఆహారం వరి కాబట్టి, బియ్యంలో పోషకాలను చేర్చి అందించాలని ప్రభుత్వం భావించింది. 'ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్' (ఎఫ్ఆర్కే)ను బియ్యంలో చేర్చడం ద్వారా బలవర్ధక బియ్యం తయారవుతోంది. 'ఎఫ్ఆర్కే'లో 'భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ'-'ఎఫ్ఎస్ఎస్ఏఐ' నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ 12 వంటి సూక్ష్మ పోషకాలను కలుపుతారు.

సూర్యప్రభ వాహనంపై బద్రి నారాయణుడి అలంకారంలో మలయప్పస్వామి దర్శనం

తిరుపతి, అక్టోబర్ 10 : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మలయప్పస్వామి గురువారం బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాతని అర్చకులు తెలిపారు. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, నత్యంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని వెల్లడించారు. ఈ సందర్భంగా వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు.

మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. ఈరోజు రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్పస్వామి ఊరేగుతారని వివరించారు. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామల రావు దంపతులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

రాజస్థాన్, పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రూ.4,406 కోట్ల పెట్టుబడితో 2,280 కి.మీ. రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

దేశంలోని ఇతర ప్రాంతాలలో మాదిరిగానే సరిహద్దు ప్రాంతాలలో కూడా సౌకర్యాల కల్పనతో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న విధానానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు.

ఈ నిర్ణయం రోడ్డు, టెలీకమ్యూనికేషన్ల అనుసంధానం, నీటి సరఫరా, ఆరోగ్యం, విద్య సౌకర్యాల వృద్ధిపై ఎంతో ప్రభావం చూపనుంది. ఇది గ్రామీణ జీవనోపాధిని పెంచడంతోపాటు, ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఇంకా ఈ ప్రాంతాలను మిగిలిన రహదారుల వ్యవస్థతో అనుసంధానం చేస్తుంది.

గుజరాత్ లోథాల్లోని నేషనల్ మారిటైం హెరిటేజ్ కాంప్లెక్స్ (ఎన్ఎంహెచ్సీ) అభివృద్ధికి కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర కేబినెట్ గుజరాత్ లోథాల్లో నేషనల్ మారిటైం హెరిటేజ్ కాంప్లెక్స్ (ఎన్ఎంహెచ్సీ) అభివృద్ధికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేయనున్నారు.

మాస్టర్ ప్రణాళిక ప్రకారం స్వచ్ఛంద సంస్థలు, విరాళాల ద్వారా నిధులు సమీకరించిన తర్వాత 1బీ దశ, రెండో దశలను పూర్తి చేసేందుకు కేంద్ర కేబినెట్ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది.

1బీ దశ కింద లైట్ హౌస్ మ్యూజియం నిర్మాణానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ లైట్ హౌసెస్ అండ్ లైట్షిప్స్(డీజీఎల్ఎల్) నిధులు సమకూర్చనుంది.

భవిష్యత్ ఎన్ఎంహెచ్సీకి సంబంధించిన దశల అభివృద్ధి, నిర్వహణ కోసం సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం, 1860 ప్రకారం ఓడరేవులు, సరుకు రవాణా, జలమార్గాల మంత్రి నేతృత్వంలోని పాలక మండలి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయనున్నారు.

ఇప్పటికే 1ఏ దశ పనులు 60 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఈ దశ పనులు 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు 1ఏ, 1బీ దశలను ఈపీసీ విధానంలో, రెండో దశను ల్యాండ్ సబ్ లీజింగ్/పీపీపీ ద్వారా చేపట్టనున్నారు. ఎన్ఎంహెచ్సీని ప్రపంచస్థాయి వారసత్వ మ్యూజియంగా అభివృద్ధి చేయనున్నారు. ఎన్ఎంహెచ్సీ నిర్మాణం ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. స్థానిక ప్రజలు, పర్యాటకులు, సందర్శకులు, పరిశోధకులు, స్కాలర్లు, ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థలు, సాంస్కృతిక సంస్థలు.. పర్యావరణం, సంరక్షణ సమూహాలు, వ్యాపారులకు ఎంతో సహాయపడుతుంది.

దేశ 4,500 సంవత్సరాల పురాతన సముద్ర వారసత్వాన్ని ప్రదర్శించడానికి ప్రధాన మంత్రి విజన్ ప్రకారం ఓడరేవులు, సరుకురవాణా, జలమార్గ మంత్రిత్వ శాఖ (ఎంఓపీఎస్డబ్ల్యూ) లోథాల్ వద్ద ప్రపంచ స్థాయి ఎన్ఎంహెచ్సీని ఏర్పాటు చేస్తోంది.

ఎన్ఎంహెచ్సీ మాస్టర్ ప్రణాళికను ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ మెసర్స్ ఆర్కిటెక్ట్ హఫీజ్ కాంట్రాక్టర్ రూపొందించగా.. 1ఏ దశ నిర్మాణాన్ని టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్కు అప్పగించారు. 1ఏ దశలో 6 గ్యాలరీలతో ఎన్ఎంహెచ్సీ మ్యూజియం ఉండనుంది. ఇందులో బాహ్య నావికా కళాఖండాలు(ఎక్సటర్నల్ నావల్ ఆర్టిఫ్యాక్ట్స్) (ఐఎన్ఎస్ నిశాంక్, సీ హారియర్ యుద్ధ విమానం, యూహెచ్ 3 హెలికాప్టర్ మొదలైనవి)..ఓపెన్ అక్వాటిక్ గ్యాలరీ, జెట్టీ సదకదారితో కూడిన లోథాల్ టౌన్షిప్ ప్రతిరూప నమూనా ఉంటాయి.

1బీ దశలో మరో 8 గ్యాలరీలతో ఎన్ఎంహెచ్సీ మ్యూజియం, ప్రపంచంలోనే ఎత్తైన లైట్హౌజ్ మ్యూజియం, బాగీచా కాంప్లెక్స్ (సుమారు 1500 కార్ల పార్కింగ్ సదుపాయం, ఫుడ్ హాల్, మెడికల్ సెంటర్ మొదలైనవి) ఉండనున్నాయి.

రెండో దశలో కోస్టల్ స్టేట్స్ పెవిలియన్స్ (ఆయా తీరప్రాంత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అభివృద్ధి చేయనున్నాయి), ఆతిథ్య జోన్ (మారిటైమ్ థీమ్ ఎకో రిసార్ట్ అండ్ మ్యూజ్యూటెల్స్), లోథాల్ నగరం ప్రత్యక్ష అనుభవాన్ని పొందే ఏర్పాటు, మారిటైమ్ ఇనిస్టిట్యూట్ అండ్ హాస్టల్, 4 థీమ్ పార్కులు (మారిటైమ్ థీమ్ పార్కు, నావికా దళం థీమ్ పార్కు, వాతావరణ మార్పు థీమ్ పార్కు, స్మారక చిహ్నాల పార్కు, అడ్వెంచర్ అ